www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం. తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 141 | శుక్రవారం, ఫిబ్రవరి 09 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## తెలంగాణలో

# ప్రజాప్రభుత్వం ఏర్పాటు

**ప్రజాభవన్ కంచె తొలగింపుతో ప్రజలకు స్వేచ్ఛ**

**ఇచ్చిన హామీ మేరకు 2లక్షల ఉద్యోగాల భర్తీ**

**ఆరుగ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం**

**ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**



**హైదరాబాద్,( క్విక్ టుడే ) :** తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాడారని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ ముందున్న ఇనుప కంచెను తొలగించడం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ కలిగించామని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ఇదని అన్నారు.టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. పెద్దఎత్తున మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపడతామని.. ఆ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందని చెప్పారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే పనిలో ఉన్నామని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సామాన్య ప్రజల కోసం ప్రజాభవన్‌ను తెరిచామని చెప్పారు. ఆరు గార్యంటీలల్లో రెండింటిని అమలు చేశామని.. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామన్నారు. గత ప్రభత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి.. మాకు అప్పగించారని..ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని చెప్పారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని.. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కాలానుగుణంగా హామీలను అమలు చేస్తామని.. ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో 1.8 కోట్ల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ కంచెను తొలగించారన్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని ప్రశంసించారు. యువకుల బలిదానాలతోనే తెలంగాణ ఏర్పాటైందని గుర్తు చేశారు. ప్రజాకాంక్షలు నెరవేరేలా ఈ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ప్రజాభవన్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజలకు అనుమతి లభించిందని, తెలంగాణ ఏర్పాటులో కలిసి వచ్చిన పార్టీలు, వ్యక్తులకు తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలంలో అమలు చేస్తామని, ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 15 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. పాలమూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, టిఎస్‌పిఎస్‌సి ద్వారా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేవంత్ ప్రభుత్వం కొత్త ఎంఎస్ఎంఇ విధానం ప్రకటించిందని, దావోస్ సమావేశంలో రూ.40 వేల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని వెల్లడించారు. తెలంగాణ ఇచ్చిన అప్పటి మన్మోహన్ సింగ్ సర్కారుకు ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ అగ్రనేత, యుపిఎ వైఎస్ ఛైర్మన్ సోనియాగాంధీ పోషించిన చారిత్రక పాత్రను ప్రభుత్వం స్మరించుకుంటోందన్నారు. ప్రజాపాలనలో 1.2 కోట్ల దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని తమిళి సై వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. అర్హులైన వారికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు.

## కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించింది

# కెసిఆరే

– మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,( క్విక్ టుడే ) :** కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించారని... అప్పుడు కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ప్రతిరోజు 12 టీఎంసీలను ఏపీ తీసుకుని వెళుతుంటే.. కేసీఆర్ ఎందుకు అడ్డుకోలేదన్నారు. ఇద్దరి మధ్యా ఏదో అవగాహన లేకుంటే ఇలా ఎందుకు జరుగుతుందని అన్నారు. అయితే ఇదే సందర్భంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలుస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తా అని అన్నారు. బేసిన్‌లు లేవు భేషజాలు లేవని కేసీఆర్.. ఆయన కమిట్‌మెంట్ చేసుకున్నారని ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని సీఎం అన్నారు. మరో మూడు నెలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ రాజ్యసభలో ఏపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు సీఎం స్టాంరగ్ కౌంటర్ ఇచ్చారు. విజయ సాయి రెడ్డి .. నాన్ సీరియస్ పోలిటిషన్... అలాంటి వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అంటూ ముఖ్యమంత్రి కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయం మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎల్‌వోపీ మార్పు స్పీకర్ నిర్ణయం అని తెలిపారు.

## ఉభయసభలు నేటికి వాయిదా

**హైదరాబాద్,( క్విక్ టుడే ) :** ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగంలో కాళోజీ కవితను ప్రస్తావించిన అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు కవితతో గవర్నర్ తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. అయితే ఆ కవితలో గత ప్రభుత్వం తీరును ఎండగడుతూ గవర్నర్ వ్యాఖ్యలు చేశారు.‘ అధికారమున్నదని హద్దు పద్దు లేక.
అన్యాయమార్గాల నార్జింపబూనిన .అచ్చి వచ్చే రోజులంతమైనాయి .

# మోడీ బిసి కాదు..ఓసికి చెందిన వ్యక్తి

**అందుకే కులగణను వ్యతిరేకిస్తున్నారు**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ**

**తిప్పికొట్టిన కేంద్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ,( క్విక్ టుడే ) :** ప్రధాని మోదీ ఓబిసికి చెందిన వ్యక్తి కాదని మోడీని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన వ్యాఖ్యలను కేంద్రప్రభుత్వం తోసిపుచ్చింది. 'రాహుల్ ప్రకటనపై వాస్తవాలు' అంటూ మోదీ జన్మించిన కులం గురించి స్పష్టత ఇచ్చింది. ప్రధాని మోదీ ఘాంచీ కులానికి చెందిన కుటుంబంలో జన్మించారని, 2000 సంవత్సరంలో గుజరాత్‌లో అధికారంలో ఉన్న భాజపా ఆ కులాన్ని ఓబీసీ విభాగంలో చేర్చిందని వివరించారు. గుజరాత్‌లో ఒక సర్వే అనంతరం మండల్ కమిషన్ కింద ఓబీసీ జాబితాను తయారుచేసింది. అందులో ఘాంచీ కులం పేరు కూడా ఉంది. దీనిని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు జులై 25, 1994లో నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు మోదీ స్వరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఆ తర్వాత ఏప్రిల్ 4, 2000లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా దానిని ఓబీసీ జాబితాలోకి చేర్చారు. ఈ రెండు ప్రకటనలు ఇచ్చిన సమయంలో మోదీ అధికారంలో లేరు' అని కేంద్రం వెల్లడించింది.ఎన్నికల సమయంలో మాత్రమే మోదీకి తాను ఓబీసీననే విషయం గుర్తుకువస్తుందని కొద్దిరోజుల క్రితం రాహుల్ విమర్శించిన సంగతి తెలిసిందే. లేకపోతే కులగణన కోరిన ప్రతిసారీ దేశంలో ఉన్నది ధనిక, పేద అనే రెండు కులాలు మాత్రమే అని చెప్తారన్నారు. రాహుల్ వ్యాఖ్యలను ఉద్దేశించి బుధవారం పార్లమెంట్‌లో మోదీ స్పందించారు. 'దళితులు, ఆదివాసీలు, వెనకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం' అని వెల్లడించారు. అయితే మోదీ తన కులం విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిశాలోని ఝార్సుగూడలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ఓబీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని.. జనరల్ కేటగిరీకి చెందిన వారని ఆరోపించారు. ఆయన తన కులం గురించి అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.

# మన్మోహన్ సేవలు నిరుపమానం

**ఆయన నిబద్ధత ఎంపీలకు ఆదర్శరం – రాజ్యసభలో ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ,( క్విక్ టుడే ) :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసి ంచారు. రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యుల వీడ్కోలు సందర్భంగా ప్రధాని సభలో ప్రసంగించారు. మోదీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ తన ఆరోగ్యం బాలేనప్పుడు కూడా వీల్ చైర్‌లో పనిచేశారని గుర్తు చేశారు. ఒకానొక సమయంలో ఓటింగ్ సందర్భంగా మన్మోహన్ వీల్ చైర్‌లో వచ్చి ఓటు వేశారని ఆ ఘటన వృత్తిపట్ల తనకున్న నిబద్ధతకు తార్కాణంగా నిలిచిందని పేర్కొన్నారు. పదవీ విరమణ చేయనున్న రాజ్యసభ సభ్యులకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఢిల్లీలోని తన నివాసంలో గురువారం వీడ్కోలు ఇవ్వనున్నారు. ఈమేరకు ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో రాజ్యసభ సభ్యులు గ్రూప్ ఫొటోలు దిగారు.రాజ్యసభలో 56 మంది ఎంపీలు త్వరలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం వారికి సభలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ మాజీ ప్రధాని, కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఎంపీలందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ దేశానికి మన్మోహన్‌జీ చేసిన సేవ అపారం. సుదీర్ఘకాలం పాటు రాజ్యసభకు ఆయన అందించిన సహకారం, దేశాన్ని నడిపించిన తీరు ఎప్పటికీ గుర్తుంటుంది. రాజ్యసభలో ఇటీవల ఓ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ట్రెజరీ బెంచ్ గెలుస్తుందని తెలిసినప్పటికీ ఆయన వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటు వేశారు. ఓ సభ్యుడిగా తన విధుల విషయంలో ఎంత బాధ్యతగా ఉన్నారనడానికి ఇదొక ఉదాహరణ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆయన చక్రాల కుర్చీలో ఉన్నా పనిచేశారు. ఎంపీలందరికీ ఆయన ఆదర్శం అని మోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ విడుదల చేసిన 'బ్లాక్ పేపర్' గురించి మోదీ ప్రస్తావించారు. ఆ పత్రం మా ప్రభుత్వానికి దిష్టి చుక్క లాంటిదే.



## 13 వరకు అసెంబ్లీ బడ్జెట్

# సమావేశాలు

**సమావేశానికి హరీష్ రాకపై శ్రీధర్ బాబు అభ్యంతరం**

**హైదరాబాద్,( క్విక్ టుడే ) :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాలని బీఏసీ సమావేశం నిర్ణయించింది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. శుక్రవారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థకమంత్రి హోదాలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెడుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవే తొలి బడ్జెట్ సమావేశాలు కాగా... పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష స్థానంలో ఉండి సమావేశాల్లో పాల్గొంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టడానికే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. అనంతరం బ్జడెట్‌పై సాధారణ చర్చ జరగనుంది. ఈ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తిని సంతరించుకున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపటానికి ప్రభుత్వం సిద్ధమవుతుండగా.. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమవుతోంది.



## ఉచిత విద్యుత్ పథకంపై

# సీఎం కసరత్తు

**అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు ప్రణాళిక**

**రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్ అనుసంధానం!**

**హైదరాబాద్,( క్విక్ టుడే ) :** మాటతప్పం..మడమ తిప్పం అనే విధంగా పాలనలో దూసుకెళ్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే పనిలో పడింది కాంగ్రెస్ సర్కార్. ఉచిత విద్యుత్ సరఫరా కోసం కసరత్తు చేస్తోంది. తొలిదశలో రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్ అనుసంధానమై ఉన్న కరెంట్ కనెక్షన్ల ఇళ్లకు.. గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని భావిస్తోందట. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు ఈ మూడింటినీ ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వీటి ఆధారంగా విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. ఉచిత కరెంట్ కోసం ప్రజాపాలనలో 81 లక్షల 54 వేల 158 దరఖాస్తులిచ్చారు. వీటిలో 30 శాతం మంది రేషన్‌కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లను సరిగా నమోదు చేయలేదు.

# 13న భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8( క్విక్ టుడే ) :** ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,.టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్త అమిత్ రెడ్డి లు కోరారు. ఈనెల 13న ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ పోస్టర్ ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ఆవిష్కరించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, నార్కట్ పల్లి మండలాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ చెరకు సుధాకర్ , షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దేవాదుల కాలువ ద్వారా గుండాల మండలానికి సాగునీరు అందించాలి

**ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి**



**గుండాల, క్విక్ టుడే :** గుండాల నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి రావలసిన సాగునీరు వెంటనే విడుదల చేయాలని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి అన్నారు. గురువారం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలంలోని కుమ్మాయిపల్లి అనంతరం వెల్మజాల సుద్దాల బ్రాహ్మణ పెల్లి రామారం బండ కొత్తపెల్లి వరకు, కాలువను పరిశీలించి మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి శ్రీరామ్ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నవాబు పేట రిజర్వాయర్ కు నీరు విడుదల చేసి గుండాల మండ దానికి రావాల్సిన నీటిని వెంటనే విడుదల చేయాలని జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడారు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి ఈ ప్రాంతంలో కరువును నివారించేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పనులు ప్రారంభించారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతానికి సాగునీరు అందడం లేదని రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు గుండాల మండలంతో ఉన్న దేవాదుల కాలువలో చెత్తాచెదారం కంప చెట్టు మొలిచి మండలానికి నీరు అందడం లేదని అన్నారు అన్ని గ్రామాలకు నీరు అదే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి ఆల్రా డైరెక్టర్ ఇమ్మడి దశరథ అత్తి సత్తయ్య లక్ష్మణ్ నరేష్ యాదగిరి పాల్గొన్నారు

# నల్లగొండ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు ప్రారంభం





**నల్లగొండ. ఫిబ్రవరి 8, క్విక్ టుడే (ప్రతినిధి) :** నల్లగొండ పాతబస్తి హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మాణం చేసిన అభయాంజనేయ దేవస్థానంలో నాలుగు రోజుల పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు పూజా కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, పుణ్యహ వచనం - పంచగవ్యప్రశాన - రుత్విక్ వరణం - దీక్షాధారణ మాతృకా పూజనం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జలాధివాసం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్క హిందూ కుటుంబం నుండి నీళ్ళు, పంచామృతాలు తీసుకొని వచ్చి వారి యొక్క స్వహస్తాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు దేవలపల్లి నాగరాజు శర్మ తెలియజేశారు.. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అర్చకులు దేవులపల్లి నాగరాజు శర్మ, మద్దులూరి శ్రీనివాసా శర్మ, శాశ్వత అధ్యక్షులు వేయన పల్లి లక్ష్మణరావు, బైరవని రాజయ్య గౌరవ అధ్యక్షులు, వీరెల్లి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు, బండారు ప్రసాద్ కార్యదర్శి, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, రేవల్లి కాశమ్మ, రావిరాల వెంకట్, నున్నరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగుల్లా యాదగిరి, గుండబోయిన వెంకన్న, దాసోజు యాదగిరి, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులతో మహిళలపై పెరుగుతున్న నేరాలు

**-మునుగోడు తరహాలో బెల్టు షాపులను ఎత్తివేయాలి**

**-రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపు**







**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8( క్విక్ టుడే) :**
విచ్చలవిడి మద్యంతో జిల్లాలో నేరాలు పెరిగిపోతున్నాయని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ యు టి ఎఫ్ కార్యాలయంలో "విచ్చలవిడి బెల్టు షాపులు-పెరుగుతున్న నేరాలు" అనే అంశంపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ నూతన ఆదాయ మార్గాలను సృష్టించాల్సిన పాలకులు మద్యాన్ని ఆధారంగా చేసుకొని మద్యం పైన వచ్చే ఆదాయం ఆధారంగా ప్రభుత్వాలు నడపడం అనేది దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పసిపిల్లల నుండి మొదలుకొని పండు ముసలి వరకు 'మద్యం' వ్యసనానికి లోనై మహిళలపై ఆకృత్యాలకు పాల్పడుతున్నారని వారన్నారు. విచ్చలవిడి మద్యం అమ్మకాల ద్వారానే మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని వారన్నారు. మునుగోడు నియోజకవర్గం లో బెల్టు షాపు లేని వ్యవస్థను అక్కడ ఎమ్మెల్యే తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. మునుగోడు తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బెల్ట్ షాప్ నిషేధిత పాలసీని తీసుకొచ్చి ఎత్తివేయాలని కోరారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి వాస్తవంగా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేనట్లయితే అలాంటి వారికి ప్రభుత్వం మరో మార్గం ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకునే విధంగా వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బెల్ట్ షాపులో ఎత్తివేత కోసం జిల్లావ్యాప్తంగా కార్యాచరణ చేపట్టి బెల్ట్ షాపుల నిషేధిత ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని వారన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో హెచ్ఎం అరుణకుమారి, నాగమణి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సభ్యురాలు మట్టమ్మ సీనియర్ నాయకురాలు గాద పద్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు, పూలమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు శాంతమ్మ, టౌన్ అధ్యక్షురాలు ఊర్మిళ, హుస్సేన్, కృష్ణవేణి, సరిత మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలగూడెం హత్య కేసును ఛేదించిన పోలీసులు

**నిందితులు అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు : డి.ఎస్.పి లక్ష్మీనారాయణ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8( క్విక్ టుడే) :**
నల్లగొండ జిల్లా కేతపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో వివాహేతర సంబంధంతోనే వంటల సైదులను హత్య చేసినట్లు డి.ఎస్.పి లక్ష్మీనారాయణ వెల్లడించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాహేతర సంబంధంతోనే వంటల సైదులు తండ్రి జానయ్య హత్య జరిగినట్లు వివరించారు. కేతపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సైదులు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని వివరించారు. అదే గ్రామానికి చెందిన మోదాల శ్రావణ్ కుమార్ వ్యవసాయ భూమిలో కూలిపనికి వంటల సైదులు వెళ్లేవాడని తెలిపారు. ఈ క్రమంలోమోదల శ్రవణ్ కుమార్ భార్యతో సైదులు చనువుగా ఉండేవాడని. దీంతో తన భార్యతో వివాహ వివాహేతర సభను కొనసాగిస్తున్నారని అనుమానంతో సైదులు పై శ్రావణ్ కుమార్ కోపం పెంచుకున్నట్టు వివరించారు. వివాహేతర సంబంధ విషయం శ్రవణ్ కుమార్ తన సొంత బామ్మర్ది సూర్యాపేట జిల్లా కుడకుడ గ్రామానికి చెందిన బండారి వెంకటేష్ కు వివరించారు. వెంకటేష్ స్వయానా బాబాయ్ కుమారుడైన బండారి సాయికుమార్ సహాయం కోరారు. ముగ్గురు కలిసి వంటల సైదులు ను ఎలాగైనా చంపాలని పథకం పనినట్లు పోలీసు విచారణలో నిందితులు వెల్లడించినట్టు వివరించారు. పథకంలో భాగంగా ఈనెల 3న శనివారం రాత్రి వంటల సైదులు ఇప్పలగూడెం గ్రామం లో బెల్టు షాపులో మద్యం సేవిస్తుండగా వెంకటేష్, సాయి కుమారులు ఇద్దరు అక్కడికి వెళ్లారు. గ్రామ



శివారులో ఐకెపి సెంటర్ వద్ద మద్యం సేవిద్దామని వంటల సైదులు తోడుగా తీసుకొని, మద్యం కొనుగోలు చేసి వెంట తీసుకొని వెళ్లారు. శ్రవణ్ కుమార్ కూడా వారి దగ్గరికి చేరుకొని, నలుగురు కలిసి మద్యం సేవించినట్లు వివరించారు. మోదల శ్రవణ్ కుమార్ వంటల సైదులతో కలగజేసుకొని తన భార్యతో ఎందుకు చనువుగా ఉంటున్నావని ఘర్షణ పడ్డారు. దీంతో పెద్ద గొడవ గా మారిందని తెలిపారు.
చంపాలని పథకంలో భాగంగానే వెంట తెచ్చుకున్న సుత్తితో శ్రవణ్ కుమార్, వెంకటేశులు వంటల సైదులు కొట్టడంతో చనిపోయాడు. ఘర్షణ జరుగుతున్న సమయంలో రోడ్డుపై సాయికుమార్ కాపలాగా ఉన్నాడు. ఈ హత్యపై కేతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించినట్లు వివరించారు. ఈనెల 7న ముగ్గురు నిందితులను ఇప్పలగూడెంలో అరెస్ట్ చేసినట్లు వివరించారు. హత్యకు ఉపయోగించిన సుత్తి రెండు బైకులు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన శాలిగౌరారం సిఐ ఎస్ రాఘవరావు.కేతపల్లి ఎస్ఐ శివతేజ, సిబ్బంది మహేష్ అజిత్ రెడ్డిని డిఎస్పీ అభినందించారు.

# మేడ్చల్ జిల్లాలో 28,75,907 మంది ఓటర్లు

**సవరించిన ఓటర్ల జాబితా విడుదల చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే ప్రతినిధి :** గురు వారం జిల్లాలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి. ఆర్. ఓ. హరిప్రియ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రకారం నమోదులు, తొలగింపుల అనంతరం జిల్లాలో సవరించిన ఓటర్ల జాబితా విడుదల చేశారు. జిల్లాలో 28,75,907 మంది ఓటర్లుగా నమోదయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. 10,264 మంది యువత కొత్తగా ఓటర్ జాబితాలో చేరినట్లు తెలిపారు. ఇందులో సర్వీస్ ఓటర్లు 715 మంది, దివ్యంగులు 26.207, పురుషులు 14,83,448 మంది, స్త్రీలు 13,92,074 మంది, ట్రాన్స్ జెండర్ 385 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. 80 సంవత్సరాల పై బడిన వయోవృద్ధులు, దివ్యంగులు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకుంటే వారికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించాలని పార్టీ ప్రతినిధులు కోరగా, ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం తొలగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టరేటులో నిర్వహిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో భాగంగా ఈవీఎం, వీవీ ఫ్యాట్, బ్యాలెట్ బాక్స్ ల పనితీరు ను అదనపు కలెక్టర్ తో కలిసి రాజకీయ పార్టీ ప్రతినిధులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# తక్షణమే కేంద్ర ప్రభుత్వం కృష్ణానది జలాలలో తెలంగాణ వాటా తేల్చాలి

## -టిజెఎస్ జిల్లాఅధ్యక్షులుపన్నాలగోపాలరెడ్డి

**నల్లగొండ. ఫిబ్రవరి 8, క్విక్ టుడే(ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం కృష్ణానది జలాలలో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా తక్షణమే తేల్చాలని నల్లగొండ జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప న్నాల గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా జలాలలో న్యాయమైన వాటా కేంద్ర ప్రభుత్వ వివక్షత, బీఆర్ఎస్ నిర్లక్ష్యం దగాపడ్డ నల్లగొండపై ఫిబ్రవరి11న నల్లగొండలో జరుగు సదస్సు పోస్టర్స్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం బిల్లు 2014లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి హామీలను ఇచ్చింది అన్నారు. రాష్ట్రస్థాయి సంస్థలను, ఆస్తులను విభజించడానికి, ఉద్యోగుల పంపిణీ, కృష్ణ జలాలలో తెలంగాణకు, న్యాయమైన వాటాకు హామీనిచ్చింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదు అన్నారు. గత పదేండ్ల కెసిఆర్ పాలనలో ఏనాడు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది లేదు అన్నారు , విభజన హామీల అమలు కోసం పోరాడింది లేదు అన్నారు. నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు గత పది సంవత్సరంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా నల్గొండ జిల్లాను బీడు భూములుగా తయారుచేసి ఇప్పుడు నల్లగొండ జిల్లా పై కృష్ణ జలాలకు సంబంధించి మొసలి కన్నీరు కాస్తున్నారని కేసీఆర్‌ను విమర్శించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం వస్తున్నట్లు వెళ్ళడించారు. నల్గొండ పార్లమెంట్ స్థాయిలోని ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమకారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ 11న నిర్వహించే సదస్సు లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్, పగిళ్ల ఆంజనేయులు, అనిల్, వల్కి క్రాంతి కుమార్, సైదా నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కురంపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8 ( క్విక్ టుడే ) :** గావ్ చలో – బస్తీ చలో (పల్లెకు పోదాం, వార్డు కు పోదాం) అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం కురంపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి పల్లెలను శుభ్రంగా ఉంచుతున్న సిబ్బందికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, మాజీ సర్పంచ్ బిజెపి రాష్ట్ర నాయకులు సమ్మిడి విజయరామ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు దవా శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో 14 రకాల సరుకులు ఇవ్వాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ సరోజ

**నల్లగొండ, ఫిబ్రవరి 8, క్విక్ టుడే(ప్రతినిధి) :** రేషన్ షాపులో 14 రకాల నిత్యావసర సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు . గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు, కృష్ణాపురం, బోటియా నాయక్ తండాలో రేషన్ షాపు సమస్యలపై సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బియ్యం మాత్రమే ఇవ్వడం వలన జీవనం గడవడం ఇబ్బందిగా ఉందని ప్రజలు వివరించారు. కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను అందించాలని ఆమె కోరారు. పేదలకి రేషన్ కార్డు లేక ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని అన్నారు. కుటుంబాలకు కొత్తగా కార్డులు రావాల్సి ఉందని అన్నారు. బియ్యం తీసుకునే సందర్భంలో సిగ్నల్ అందక, వేలిముద్రలు పడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ మహిళా కూలీల జిల్లా నాయకురాలు ఓగోటి పూలమ్మ మాజీ ఎంపీటీసీ బొగ్గరపు కృష్ణయ్య, బొగ్గరపు శ్రీను బొంగురాల వెంకయ్య, బొడ్డు సైదులు, ధరావత్ సైదా, నూకపంగా విజయ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ మెంబర్ గా బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** తెలంగాణ శాసన సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు. బుధవారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. చైర్మన్ గా గడ్డం ప్రసాద్ తో పాటు మిగతా తొమ్మిది మందిని శాసన సభ వ్యవహారాల సలహా కమిటీ సభ్యులు గా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కడియం శ్రీహరి, అక్బరుద్దీన్ ఓవైసీ, కునమనేని సాంబశివ రావులను సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబు సలహా మేరకు రేవంత్ నిర్ణయాలు

**హైదరాబాద్:** గురువు చంద్రబాబు బాటలో శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి నడుస్తు న్నాడని.. ఆయనలో పచ్చ రక్తం ప్రహిస్తోందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డిని నియమించడంపై ఎమ్మెల్సీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని డిమాండ్ చేశారు. మహేందర్ రెడ్డిపై ఆరోపణల నేపథ్యంలో జ్యుడిషియల్ విచారణ జరిపించాలన్నారు.

## కేరళ ప్రభుత్వంపై కేంద్రం

# నిరంకుశ ధోరణి మానుకోవాలి

## సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ టౌన్. ఫిబ్రవరి 8 క్విక్ టుడే (ప్రతినిధి) :** కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందని సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. గురువారం సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నెహ్రూగంజి హమాలి ఆఫీసు నుండి తులసీ నగర్, పెదగడియారం, మైసయ్య సర్కిల్, ప్రకాశం బజార్ , ఎగ్బాల్ మినార్, అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వివక్షపూరిత విధానాలు రాష్ట్రాల హక్కులపై దాడులకు వ్యతిరేకంగా సిఐటియు సంఘీభావ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. కేరళ ప్రభుత్వంపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అణిచివేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. కేరళలో విపత్తులు, కష్టకాలంలో కూడా సహాయం చేయకుండా కేంద్రం మొండి చేయి చూపిందన్నారు. ఎల్ డి ఎఫ్ ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆటంకాలు కలిగిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తి లో ముందంజలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన సంక్షోభం ఏర్పడిందన్నారు. 2021- 22 లో కేరళ రుణ పరిమితి తగ్గించిందని అన్నారు. జీఎస్టీ వంటి ఆదాయ వనరును తగ్గించిందని అన్నారు. ప్రతిపక్ష నేతలపై ఈడి, సిబిఐ, ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లను ఉపయోగించడం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలలో కేంద్రం జోక్యం చేసుకొని దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ వ్యవహారాలలో గవర్నర్ జోక్యం చేసుకొని మితిమీరి వ్యవహరించడం, ప్రభుత్వ పని విధానం పై ప్రభావం పడుతుందని అన్నారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం విద్వేష పూరిత వైఖరి అవలంబించడం సరికాదని ఇది మేధావులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కేరళ ప్రభుత్వానికి ప్రజలకు సిఐటియు సంఘీభావంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేష్ మారయ్య ,కోశాధికారి నాగరాజు, బక్కయ్య, వీరబాబు ,వెంకన్న, నాగరాజు, నరసింహ పాల్గొన్నారు.

# దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి

**కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున**

**నల్లగొండ పెద్ద గడియారం చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన**

**మిగతా సంక్షేమ పథకాల లాగానే దళిత బంధును కొనసాగించాలి**

**నల్లగొండ. ఫిబ్రవరి 8 క్విక్ టుడే (ప్రతినిధి) :** దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు పేదరిక రేఖకు దిగువన ఉన్న దళితులను దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళిత బంధు ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్ తో గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో దళిత బందు బాధితులతో నల్లగొండ పెద్ద గడి యారం చౌరస్తాలో పెద్ద ఎత్తున అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడుతూ దళిత బందుకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు గ్రౌండ్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు. నల్లగొండ నియోజకవర్గం లోని 1055 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగిందని,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలి గౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మంది ని దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని వారన్నారు. గ్రామ కార్యదర్శుల,ఎంపీడీవోల నల్లగొండ మునిసిపల్ అధికారుల సమక్షంలో ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది. ఎన్నికల కోడ్ ముగిసి నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది. ఐనా మాకు రావాల్సిన దళిత బంధు నిధులను రీలిజ్ చేయలేదన్నారు..కావునా నిధులను మంజూరు చేయుటకు వేగవంతం గా గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయాలని కోరారు.డిసెంబర్ లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు ఏ విధంగా అయితే కొనసాగిస్తుందో అదే తరహాలో దళిత బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలను కొనసాగిస్తూ ఒక దళిత బంధు పథకం విషయమంలో ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో స్పష్టం చేయాలన్నారు.దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడానికి ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను అగ్గిపాలు చేయకుండా ఎక్కడనైతే ప్రక్రియ ఆగిపోయిందో అక్కడనుండి పున ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం క్రింద 12 లక్షల రూపాయలను దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు చేసి వారి ఆదరాభిమానాలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల దళిత బహుజన సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని దళిత బంధు బాధితుల ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి ఉద్యమంగా మలుచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళగా అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగారు.ఈ కార్యక్రమంలో బడుపుల శంకర్,అద్దంకి రవీందర్, గాదే నరసింహ, కట్టెల శివ కుమార్ , మామిడి రమేష్, పోతే పాక నవీన్, పిచ్చయ్య ,నాగయ్య బొల్లు రవీందర్, బొల్లెద్దు నాగయ్య, సైదులు, కిన్నెర అంజి,యన్నమల్ల వెంకటేశం, మైనం నాగేందర్ ,గోలి రమేష్ ,యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై ప్రస్తావన ఏదీ

**స్పష్టత లేకుండా గవర్నర్ ప్రసంగం**

**పంటలకు బోనస్,రుణమాఫీపై దాటవేత**

**మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి8:** హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేకపోయిందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇచ్చే విషయాన్నీ ప్రస్తావించ లేదన్నారు. గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్ట దిగజార్చిందన్నారు.ప్రజావాణి తుస్సుమన్నదని విమర్శించారు. ప్రజావాణిలో రోజూ సీఎం స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తా మన్నారు. మొదటి రోజు తరువాత సీఎం మొహం చాటేశారని విమర్శించారు. ప్రజావాణికి రోజుకొక మంత్రి వెళ్తారన్నారు.. అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్లు దరఖాస్తులు తీసుకునేవారని వెల్లడించారు. ప్రజావాణి గురించి గర్నవర్‌తో అర్ధసత్యాలు చెప్పించారన్నారు. ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మూడు చెప్పి ఒక గ్యారంటీ అమలుచేశామని



చెబుతారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే గవర్నర్ ప్రసంగంలో చెప్పించలేదన్నారు. నిర్దిష్ట సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి.. హామీల అమలును వాయిదా వేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తయ్యాయ, ఇంకా 40 రోజులే ఉన్నాయని గుర్తుచేశారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుంది.. అప్పటివరకు సాగదీసి హామీల అమలు వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు గురించి గవర్నర్ ప్రసంగంలో ఉండేదన్నారు. రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల వరకు కరెంట్ గురించి మాత్రమే ప్రస్తావించారని, మిగతా హామీలు వచ్చే ఏడాదిలో చేయలేమని అని చెప్పకనే చెప్పారని వెల్లడించారు. వంద రోజుల్లో అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. రూ.15 వేల రైతుభరోసా ఇస్తామన్నారు, 10 వేల రైతుబంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వచ్చే యాసంగి పంటకు అయినా బోనస్ ఇస్తామని చెబుతారని ఎదురు చూశాం.. కానీ నిరాశ ఎదురైందన్నారు. రూ. 40 వేల కోట్ల పెట్టుబడిపై వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ ఊసేలేదని విమర్శించారు.

# ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

**కాంగ్రెస్‌కు బిజెపి మాత్రమే పోటీ**

**బిఆర్ఎస్ పని అయిపోయినట్లే**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి8:** బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో భవిష్యత్తు లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సమగ్ర కార్యాచరణ కోసం పార్టీ పెద్దలను కలిసినట్టు ఆయన చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం జరగనుందని చెప్పారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నా యని, బీజేపీని గెలవనివ్వకూడదనే ఉద్దేశంతో రెండు పార్టీలు కుమ్మక్కు అవుతున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. రెండు పార్టీలు డూప్ ఫైటింగ్ చేస్తున్నాయని



విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేసిన బీఆర్ఎస్‌కు ఓటేసిన ఒక్కటే. కాంగ్రెస్‌కు బీజేపీనే ప్రధాన ప్రతిపక్ష పార్టీ. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో ఉండదు. బీఆర్ఎస్ అరకొర సీటు గెలిచిన, ఓడినా తెలంగాణకు ఒరిగేది ఏం లేదు. బీఆర్ఎస్ కుటుంబం కోసం పని చేసే పార్టీ. కుటుంబ అవశ్యకత పూర్తి అయిపోయింది. హైదరాబాద్‌లోని అసదుద్దీన్ ఓవైసీ సీటుతో పాటు తెలంగాణలో అన్ని సీట్లు గెలుస్తాం. హైదరాబాద్ ఎంపీ సీటులో అసదుద్దీన్‌ను ఓడిస్తాం. అందుకు గట్టి ప్రణాళికలు రచిస్తున్నాము. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలపై వస్తున్న సర్వేల్లో వాస్తవం లేదు. తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలిచేలా కార్యాచరణ చేస్తున్నాము. ఓల్డ్ సిటీలో బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డూప్ ÷టింగ్ చేస్తున్నాయి. వంద రోజుల్లో హామీలు అమలు, అవినీతి పరులపై చర్యలు అన్నారు. కానీ ఇంకా మీన మేశాలు లెక్క పెడుతున్నారు. ఇంకా సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయి. కాళేశ్వరంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకోవద్దు. జల వివాదాలపై ప్రజలను కాంగ్రెస్, బీఆర్ఎస్ మభ్య పెడుతున్నాయి. నాగార్జునసాగర్ విషయంలో రెండు ప్రభుత్వాలు కలిసి నిర్ణయం తీసుకోవాలి. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలి. కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్ సమావేశం అయ్యారు. ఏం చేశారు మరి. బీజేపీ తెలంగాణకు న్యాయం జరగాలని కోరుకుంటుంది. మోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే వసూళ్లు మొదలు పెట్టింది. కేంద్ర కాంగ్రెస్‌కు సూటు కేసులు మోస్తున్నారు. కర్ణాటకలో దోపిడీ చేసి తెలంగాణలో ఖర్చు పెట్టారు. ఇప్పుడు తెలంగాణలోనూ దోచుకుంటున్నారు. తెలంగాణ నుంచి బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది. బీఆర్ఎస్‌లో ఉన్న నేతలు బీజేపీలో చేరాలి. అందుకు నేను పిలుపు ఇస్తున్నానని అన్నారు.

# మార్కెట్లకు రుచించని ఆర్బీఐ నిర్ణయం..

## ప్రైవేట్ బ్యాంకులకు భారీ నష్టం..

### మళ్లీ లోయర్ సర్క్యూట్‌కు పేటీఎం



**న్యూఢిల్లీ :**కీలక వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగిస్తూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయం ఇన్వెస్టర్లకు రుచించలేదు. అందువల్లే గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 724 పాయింట్లు పతనం కాగా, నిఫ్టీ 21,750 పాయింట్ల దిగువన స్థిర పడింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ ఒక శాతం తగ్గి 71,428 పాయింట్లు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 212 పాయింట్లు (0.97 శాతం) పతనంతో 21,718 పాయింట్ల ముగిసింది.ఫలితంగా ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్ భారీగా 3-4 శాతం మధ్య నష్టపోయాయి. మరోవైపు ఎస్బీఐ, పవర్ గ్రిడ్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లాభాలతో ముగిశాయి. అమెరికా డాలర్ తో రూపాయి మారకం విలువ రూ.82.95 వద్ద కొనసాగుతున్నది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.35 డాలర్లు పలుకుతున్నది.ఇక నిరంతరం నిబంధనలను ఉల్లంఘించినందు వల్లే పేటీఎంపై ఆంక్షలు విధించామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించడంతో ఆ సంస్థ షేర్ గురువారం 10 శాతం పతనంతో మరో దఫా లోయర్ సర్క్యూట్‌ను తాకింది. బ్యాంకింగ్, ఫైనాన్స్, రియాల్టీ, ఆటో ఇండెక్స్ లు నష్టపోగా, నిఫ్టీ ఐటీ, మీడియా, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ లు లాభాలతో ముగిశాయి.గురువారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 72,473.42 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైనా.. ఆర్బీఐ నిర్ణయం వెలువడగానే నష్టాల్లో కూరుకున్నది. అంతర్గత ట్రేడింగ్ లో ఒకానొక దశలో 900 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ 71,230.62 పాయింట్ల కనిష్ట స్థాయిని తాకింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 723.57 పాయింట్ల పతనంతో 71,428.43 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 212.55 పాయింట్ల పతనంతో 21,717.95 పాయింట్ల వద్ద స్థిర పడింది.

# కాంగ్రెస్ చేతగానితనం వల్లే

# కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత

### : సుంకె రవిశంకర్




**భువనగిరి :** శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీ అప్పగించడం వల్ల నల్గొండకు తీవ్ర నష్టం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, ఛలో నల్లగొండ భువనగిరి కోర్డినేటర్ సుంకె రవిశంకర్ చెప్పారు. గురువారం భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గం ముఖ్య నేతలతో చలో నల్లగొండ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిట్టా బాలకృష్ణ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఛలో నల్లగొండ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాల పంపిణీని కేఆర్ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించటం వల్ల ఎడమ కాల్వ రైతాంగం మళ్లీ తిరోగమనం అయ్యేలా పరిస్థితి వచ్చిందని వాపోయారు.సాగర్ డ్యామ్ కేంద్ర బలగాల చేతికి పోయాయని, మనల్ని అడుగు కూడా పెట్టనియ్యడం లేదని, ఇది కాంగ్రెస్ వాళ్లు చేసిన నిర్వాకమని ధ్వజమెత్తారు. కృష్ణా జలాలపై కేంద్రం పెతనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పదేళ్లుగా ప్రాజెక్టులను కాపాడుకుంటూ వచ్చారని, అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని రెండు నెలలు గడవకు ముందే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఏదో ఆశించే కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్ప జెప్పుతున్నాదని ఆరోపించారు. ఛలో నల్లగొండ సభకు భువనగిరి నియోజకవర్గం నుంచి 20 వేల మంది పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లనున్నట్టు తెలిపారు. ఛలో నల్గొండ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఈడీ స్వాధీనం చేసుకున్న ఆ కారు సోరెన్‌ది కాదు..

### ఎవరిదంటే..?




**న్యూఢిల్లీ :**భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టైన జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఢిల్లీ నివాసంలో ఈడీ అధికారులు ఇటీవలే ఖరీదైన కారును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఆ ఖరీదైన బీఎండబ్ల్యూ కారు హేమంత్ సోరెన్‌ది కాదని తాజా విచారణలో తేలింది.ఆ కారు జార?ండ్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ దిగా గుర్తించినట్లు ఈడీ వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఆ కారు సాహూ సంస్థ పేరు మీదే రిజిస్టర్ అయినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూకు ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. ఫిబ్రవరి 10న విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. దీనిపై ఈడీ అధికారులు సాహూని ప్రశ్నించనున్నారు.జార?ండ్‌కు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అయిన ధీరజ్ సాహూ పేరు గతేడాది డిసెంబర్‌లో మీడియాలో తెగ మార్మోగిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబానికి చెందిన సంస్థలపై ఐటీ శాఖ చేసిన దాడుల్లో వందల కోట్ల రూపాయలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. నోట్ల కట్టలను లెక్కించేందుకు ఏకంగా 50 మంది సిబ్బంది, 40 కౌంటింగ్ మెషీన్లను వినియోగించారు. నాలుగు రోజులపాటు లెక్కించగా రూ.350 కోట్లకు పైగా లెక్కల్లో చూపని నగదు బయటపడింది. కట్టల కట్టలుగా బయటపడ్డ అక్రమ సొమ్మును లెక్కించలేక మెషీన్లు కూడా మొరాయించాయి. ఐటీయే కాదు, ఏ ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఏకదాడిలో ఇంత పెద్దమొత్తంలో అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకోవడం దేశంలో అదే ప్రథమమని అప్పట్లోనే అధికారులు చెప్పారు.

# నిరసన ర్యాలీగా పార్లమెంట్ వైపు

## వెళ్లేందుకు రైతులు యత్నం..

### అడ్డుకున్న పోలీసులు



**లక్నో:** రైతులు మరోసారి తమ నిరసనను ఉధృతం చేశారు. ర్యాలీగా పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. రైతులు ముందుకు వెళ్ల కుండా అడ్డుకున్నారు. ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈ సంఘ టన జరిగింది. ప్రాజెక్టుల కోసం తమ నుంచి సేకరించి అభివృద్ధి చేసిన అబాడీ ప్లాట్లలో పది శాతం లేదా వాటికి సమానమైన పరిహారం ఇవ్వాలని రైతులు 2019 నుంచి డిమాండ్ చేస్తు న్నా రు. 2020లో నోయిడా అథారిటీ కార్యాలయం వద్ద బైఠాయించి చాలా రోజులు నిరసన తెలి పా రు. దీంతో 2023 డిసెంబర్‌లో గ్రేటర్ నోయిడా అథారిటీ దిగి వచ్చింది. అభివృద్ధి చేసిన భూ మిలో 10 శాతం రెసిడెన్షియల్ ప్లాట్లు రైతులకు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. అనంతరం రా ష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకుంటామని అధికారులు తెలిపారు.కాగా, ఈ దిశగా ఎలాంటి పురో గతి లేకపోవడంతో ఉత్తరప్రదేశ్ రైతులు మరోసారి నిరసన బాటపట్టారు. బడ్జెట్ సమా వేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ, నోయిడా చిల్లా నుంచి పార్లమెంట్‌కు పాదయాత్ర తలపెట్టారు.

## ఫేస్‌బుక్ వేటుకు గురైన వ్యక్తి సొంత కంపెనీ ఏర్పాటు

## : ఏటా రూ. 27 కోట్ల రాబడి




**న్యూఢిల్లీ :**గతంలోఫేస్‌బుక్ నుంచి వేటుకు గురైన వ్యక్తి సొంత కంపెనీ ఏర్పాటు చేసి ఏటా రూ. 27 కోట్లు ఆర్జిస్తున్నారు. 41 ఏండ్ల టెక్ ఔత్సాహికవేత్త నో కగన్ తన సక్సెస్ ప్రస్థానాన్ని సీఎన్‌బీసీ మేక్ ఇట్స్ మిలీనియల్ మనీ సిరీస్‌లో పంచుకున్నారు. ఇజ్రాయల్ నుంచి వలస వచ్చి అమెరికాలో స్థిరపడిన కగన్ టెక్ పరిశ్రమ ద్వారా సంపద కూడబెట్టాలని కలలు కనేవారు.తాను మైక్రోసాఫ్ట్‌లో పనిచే యాలనుకున్నానని, అప్పట్లో బిల్ గేట్స్ ఐకానిక్ పర్సన్ అని, ఆయన మార్గాన్ని అనుసరించాలని కోరుకునేవాడినని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌లో 2005లో ప్రోడక్ట్ మేనేజర్‌గా చేరిన కగన్ టెక్ ప్రపంచంలో పనిచేయాలనే కలను నెరవేర్చుకున్నారు. ఆపై కంపెనీ సమా చారాన్ని మీడియాకు లీక్ చేశారనే ఆరోపణలపై అతడు ఫేస్‌బుక్‌ను వీడాల్సి వచ్చింది.ఫేస్‌బుక్, ఇంటెల్, మింట్.కాం వంటి టెక్ దిగ్గజాల్లో పనిచేసిన అనుభవంతో కగన్ తన సొంత డిస్కౌంట్ సాఫ్ట్‌వేర్ వెబ్‌సైట్, యాప్‌సుమోను 2010లో ఏర్పాటు చేశారు. తొలి ఏడాది పెద్దగా లాభాలు తెచ్చిపెట్టని కంపెనీ ఆపై కగన్ కృషి, అంకితభావంతో కంపెనీ లాభాల బాట పట్టింది. గత ఏడాది యాప్‌సుమో ఏకంగా 80 మిలియన్ డాలర్ల రాబడితో ఏడు మిలియన్ డాలర్ల పైగా లాభం ఆర్జించింది. గత ఏడాది ఖర్చులన్నీ పోగా తాను లాభం లో వాటా కింద వేతనంగా రూ. 27 కోట్లు అందుకున్నానని కగన్ చెప్పుకొచ్చారు.

## వ్యక్తి మృతదేహాన్ని స్వీకరించని కుటుంబం..

### తనకు అప్పగించాలంటూ కోర్టును ఆశ్రయించిన స్వలింగ భాగస్వామి



**తిరువనంతపురం:** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన వ్యక్తి మృతదేహాన్ని తీసుకొనేందుకు అతడి కుటుంబం నిరాకరించింది. అయితే అతడి మృతదేహాన్ని తనకు అప్పగించాలని కోరుతూ స్వలింగ భాగస్వామి కోర్టును ఆశ్రయించాడు. కేరళలోని కోచిలో ఈ సంఘటన జరిగింది. పురుషులైన జెబిన్, మను స్వలింగ వివాహం చేసుకున్నారు. వారిద్దరూ కలిసి ఒక ఇంట్లో జీవిస్తున్నారు. ఫిబ్రవరి 2న మను ఇంటి టెర్రస్ పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల తర్వాత మరణించాడు.కాగా, మను మృతదేహాన్ని తీసుకునేందుకు, ఆసుపత్రి వైద్య ఖర్చులు భరించేందుకు అతడి కుటుంబం నిరాకరించింది. అయితే మను మృతదేహాన్ని జీవిత భాగస్వామి జెబిన్‌కు అప్పగించేందుకు చట్టపరమైన నిబంధనలు లేవు. దీంతో అతడి మృతదేహం రెండు రోజులుగా ప్రైవేటు ఆసుపత్రిలోని మార్చురీలో ఉంది.మరోవైపు జెబిన్ కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. తన భాగస్వామి మను మృతదేహాన్ని అప్పగించాలని కోరాడు. కేరళ తొలి లింగమార్పిడి న్యాయవాది పద్మా లక్ష్మి ఆయన తరుపు వాదించింది. స్పందించిన హైకోర్టు ఆ ప్రైవేట్ ఆసుపత్రికి నోటీస్ పంపింది. ఎవరూ తీసుకోని మృతదేహాల కోసం ప్రభుత్వం అనుసరించే విధానాల గురించి వివరణ కోరింది. అలాగే కుటుంబ సభ్యులు తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

కాగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్త సంబంధీకులు లేదా వారసులు మృతదేహాన్ని తీసుకోని పక్షంలో వైద్య పరిశోధనల కోసం ప్రభుత్వ వైద్య కాలేజీలకు అప్పగిస్తారు.

## మరో వ్యక్తితో సంబంధంపై డాక్టర్ ఆగ్రహం..


## నర్సుపై కాల్పులు



**భోపాల్:** మరో వ్యక్తితో సంబంధంపై ఆగ్రహించిన డాక్టర్ ఒక నర్సుపై గన్‌తో కాల్పులు జరిపాడు. గాయపడిన ఆమెకు చికిత్స అందిస్తున్నారు. కాల్పులు జరిపిన డాక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని జబల పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 34 ఏళ్ల డాక్టర్ సందీప్ సోనీకి ఆసుపత్రిలో పనిచేసే 27 ఏళ్ల నర్సుతో రిలేషన్ ఉంది. అయితే ఆ నర్సు తన పాత స్నేహితుడితో చనువుగా ఉంటున్నది. డాక్టర్ సందీప్‌కు ఈ విషయం తెలిసి ఆమెను అనుమానించాడు. ఈ నేపథ్యంలో బుధవారం దీని గురించి నర్సును నిలదీశాడు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన డాక్టర్ సందీప్ తన వద్ద ఉన్న దేశీయ రివాల్వర్‌తో నర్సుపై రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు.

దీంతో ఆమె తీవ్రంగా గా యప డింది.కాగా, ఈ విషయం తెలిసిన పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్పుల్లో గాయపడిన నర్సును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డాక్టర్ సందీప్‌ను అరెస్ట్ చేశారు. హత్యాయత్నం, ఆయుధ చట్టం సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్పైసీ ఫ్లేవర్‌ను లాంచ్ చేయనున్న కోకా కోలా




**న్యూఢిల్లీ :**కోక్ కస్టమర్లు త్వరలో తమ ఫేవరెట్ డ్రింక్ స్పైసీ వెర్షన్‌ను ఆస్వాదించనున్నారు. కోకా కోలా ఇటీవలి సోషల్ మీడియా పోస్ట్‌లు ఈ సంకేతాలను పంపుతున్నాయి. కోకా కోలా తన న్యూ పర్మినెంట్ ఫ్లేవర్ కోకో కోలా స్పైస్డ్ లాంఛ్‌ను ప్రకటించింది.న్యూ వేరియంట్ డ్రింక్ తమ ఐకానిక్ కోలా, రాస్ప్‌బెర్రీ, స్పైస్డ్ ఫ్లేవర్ల మేలు కలయికగా ఉంటుందని అధికారిక ప్రకటన పేర్కొంది. ఈ డ్రింక్ షుగర్, జీరో-షుగర్ వేరియంట్స్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఫిబ్రవరి 19 నాటికి కెనడా, అమెరికా స్టోర్స్‌లో లభిస్తుందని కంపెనీ వెల్లడించింది.చిన్న, మధ్యస్థాయి కంపెనీలు పంచియర్ ఫ్లేవర్స్‌తో వినియోగదారులను ఆకర్షిస్తుండటంతో పోటీ మార్కెట్ అవకాశాలను ఒడిసి పట్టుకునేందుకు కంపెనీ కోకా కోలా స్పైస్డ్ ఫ్లేవర్‌తో ముందుకొచ్చింది. యువ వినియోగదారులను ఆకట్టుకునే క్రమంలో న్యూ ప్రోడక్ట్‌ను కోకా కోలా లాంఛ్ చేసింది. స్పైస్డ్ కోలా లాం ఛ్‌కు సంబంధించి బ్రాండ్ ఇన్‌స్టాగ్రామ్‌లో హింట్ ఇవ్వగానే నెటిజన్లు భారీగా స్పందించారు. 24 గంటల్లోనే ఈ పోస్ట్ 1.64 లక్షల వ్యూస్‌లను, 10,500 లైక్స్‌ను రాబట్టింది.

## కామారెడ్డి జిల్లాలో విషాదం..


### కుక్కల దాడిలో వృద్ధురాలి దుర్మరణం



**కామారెడ్డి :** వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. ఈ విషాదకర సంఘటన కామారెడ్డిజిల్లా మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ముస్తాబాద్ రామవ్వ (75) బుధవారం రాత్రి తన ఇంటి ముందు కూర్చ్ని ఉంది.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. అయితే ఒక్కసారిగా ఆమెపైకి దూసుకొచ్చిన వీధికుక్కల గుంపు దాడి చేసింది. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన రామవ్వను తొలుత కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించి ఆమె మార్గమధ్యలోనే మృతి చెందారు.

# ఏడాది తర్వాతే హైదరాబాద్ మెట్రో రైల్ విక్రయం

**న్యూఢిల్లీ :** తమ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫైనాన్షియల్స్ మెరుగైన తర్వాత విక్రయిస్తామని లార్సన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ) చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శంకర్‌రామన్ తెలిపారు. ఒక అంగ్ల దినపత్రికతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగల కొనుగోలుదార్లు ఉన్నప్పటికీ, వారు మెట్రో ప్రస్తుత నగదు రాబడి ఆధారంగా విలువను ఆఫర్ చేస్తున్నారని, అది ఎల్ అండ్ టీ అంచనాలకు తగినట్టు లేదని వివరించారు. ఎల్ అండ్ టీ తన నాన్-కోర్ ఆస్తులైన హైదరాబాద్ మెట్రోను, పంజాబ్‌లోని నభా పవర్ ప్లాంట్‌ను 2021లో అమ్మకానికి పెట్టింది.తగిన విలువ లభ్యంకాకపోవడంతో ప్రస్తుతం ప్రాజెక్టు బ్యాలన్స్ షీట్‌ను మెరుగుపర్చడంపై దృష్టినిలిపింది. ప్రయాణీకుల సంఖ్యను పెంచుకోవడం తదితర అంశాల కోసం ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని, ఒక ఏడాది తర్వాత విక్రయానికి తగ్గరీతిలో ఫైనాన్షియల్స్ మెరుగుపడతాయని భావిస్తున్నామని సీఎఫ్‌వో తెలిపారు.ఇప్పుడు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ద్వారా ప్రయాణించేవారి సంఖ్య రోజుకు 5 లక్షలు దాటింది. మరోవైపు ప్రాజెక్టుకు ఉన్న రుణ భారాన్ని తగ్గించేదిశగా కంపెనీకి తెలంగాణ ప్రభుత్వం రూ. 3,000 కోట్ల వడ్డీ రహిత రుణాన్ని ఇచ్చింది. రుణాన్ని తగ్గించుకునేందుకు ప్రాజెక్టులో భాగంగా ఉన్న 18.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంగల స్థలాల్ని నగదు చేయాలని ఎల్ అండ్ టీ భావిస్తున్నది. ఈ ప్రాజెక్టుకు ఉన్న అధిక రుణాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని శంకర్ రామన్ చెప్పారు. రాబడులకు దీర్ఘకాలం వేచిచూస్తే సావరిన్ వెల్త్ ఫండ్స్, ఎల్ఐసీ, ఇతర బీమా





కంపెనీలకు ఈ ప్రాజెక్టు గిట్టుబాటు అవుతుందని అన్నారు.

# కపుల్స్‌కు కొత్త నిబంధన..

## జన్యు పరీక్షలు చేయించుకున్నాకే పెళ్లికి అనుమతి

**మాస్కో :** రష్యాలోని రిపబ్లిక్ ఆఫ్ బష్కోర్టోస్టన్‌లో డాక్టర్లు కొత్త ప్రతిపాదనలు చేస్తున్నారు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్న జంట ముందుగా జన్యు పరీక్షలుచేయించుకోవాలన్న నిబంధన విధించారు. ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలంటే జన్యు పరీక్షలు తప్పనిసరిగా అని తేల్చారు. వివాహా మహోత్సవానికి ముందు రిజిస్ట్రీ ఆఫీసులో కచ్చితంగా సర్టిఫికేట్‌ను జతపరుచాల్సి ఉంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు.బష్కిర్ రాష్ట్ర ఆరోగ్య శాఖ చైర్మెన్ సలావత్ ఖర్సోవ్ తాజా ఆదేశాలపై ఓ క్లారిటీ ఇచ్చారు. పెళ్లి చేసుకోబోయే జంట తప్పనిసరిగా డీఎన్ఏ పరీక్షలు చేయించుకోవాలని, జనటిక్ స్క్రీనింగ్‌ను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవేళ ఆ జంట పెళ్లి చేసుకుంటే, వాళ్లకు పుట్టబోయే బిడ్డకు ఎటువంటి రుగ్మతలు కానీ అంగవైకల్యం కానీ ఉండకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు.

జనన రేటును పెంచాలని భావిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. ఒకవేళ ఏదైనా లోపంతో పిల్లలు జన్మిస్తే, అప్పుడు అది జన్యు సంబంధిత సమస్య అవుతుందని, అలాంటి ఉపద్రవాలు జరగకుండా ఉండేందుకే జన్యు పరీక్షలను తప్పనిసరి చేస్తున్నామని ఖర్సోవ్ తెలిపారు. మ్యారేజీకి అనుమతి కావాలంటే కపుల్స్ కచ్చితంగా డీఎన్ఏ టెస్టు చేసుకోవాల్సిందే అన్నారు.ఈ ఐడియాపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. పేరెంట్స్‌ను ఇది స్ట్రెస్‌కు గురి చేస్తుందని ఆ రాష్ట్ర కార్మిక మంత్రి లెనరా ఇవనోవా తెలిపారు. రష్యాలో ప్రతి ఏడాది సుమారు 25 వేల మంది శిశువులు జన్యుపరంపరమైన వ్యాధులతో జన్మిస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో పిల్లలను కనాలని ఇటీవల పుతిన్ ఆదేశాలు ఇచ్చిన



విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జన్యుపరమైన వ్యాధుల జాబితాను కూడా రిలీజ్ చేశారు. దాంట్లో 36 జెనటిక్ వ్యాధుల్ని సూచించారు. ఒకవేళ లోపాన్ని గుర్తిస్తే , వేగంగా చికిత్సను అందించవచ్చు అన్న అభిప్రాయాన్ని డాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు.

# జీవనశైలి వ్యాధులకు చెక్ పెట్టాలంటే..!

**హైదరాబాద్:**ఆధునిక జీవితంలో ఉరుకులు పరుగులు ఒత్తిళ్లతో సతమతమయ్యే క్రమంలో జీవనశైలి వ్యాధులు పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ఆహారాన్ని శక్తిగా మార్చే శరీర క్రియల సామర్థ్యాన్ని జీవనశైలి వ్యాధులు దెబ్బతీస్తాయి. ఈ డిజార్డర్లు సాధారణ జీవక్రియలను విచ్ఛిన్నం చేస్తాయి. మనం తీసుకునే ఆహారం నుంచి పోషకాలను జీవక్రియలు సంగ్రహించి శరీరానికి శక్తినిచ్చి, పోషణ క్రియలను చేపడతాయి. చక్కటి సమన్వయంతో సాగే ఈ వ్యవస్థ అస్తవ్యస్థమైతే జీవనశైలి వ్యాధులు తలెత్తుతాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా జీవనశైలి వ్యాధుల్లో అత్యంత అధిక జనాభాను వేధిస్తోంది మధుమేహమని నిపుణులు చెబుతున్నారు.

ఇక మధుమేహంతో పాటు ఊబకాయం, గౌచర్ వ్యాధి, ఫెనీల్కిటోనురియ, మ్యాపిల్ సిరప్ యూరిన్ డిసీజ్, హెమోక్రోమటోసిస్ వంటి వ్యాధులు వెంటాడతాయి. ఈ పరిస్థితులు తీవ్ర అలసట, బరువులో హెచ్చుతగ్గులు, వికారం వంటి లక్షణాలతో ఉంటాయి. ఇక భారత్‌లోనూ జీవనశైలి వ్యాధులు ప్రమాదకరంగా పెరుగుతూ ప్రజారోగ్య వ్యవస్థపై భారం మోపుతున్నాయి. ముఖ్యంగా నగర భారతంలో మధుమేహం, హైబీపీ, హై ట్రైగ్లిజరైడ్స్ వంటి జీవనశైలి వ్యాధులు ప్రబలుతున్నాయి.భారత్‌లో జీవనశైలి వ్యాధులకు అడ్డుకట్ట వేయాలంటే ప్రజల్లో శారీరక వ్యాయామం, ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు, రెగ్యులర్ హెల్త్‌చెకప్స్ వంటి చర్యలపై పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విక్రమ్‌జీత్ వివరించారు. జీవనశైలి వ్యాధులను నిలువరించాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, శరీర బరువు పెరగకుండా చూసుకోవడంతో పాటు మద్యం, ధూమపానం వంటి



అలవాట్లను విడిచిపెట్టాలని ఆయన సూచించారు. ఇక రోజూ తగినంత సేపు నిద్రించకపోవడం కూడా మన శరీరం పోషకాలను సరిగ్గా గ్రహించకపోవడానికి కారణమని, దీంతో పలు జీవనశైలి వ్యాధులు తలెత్తే ముప్పు నెలకొందని చెప్పారు.

# ఈనెల 10 నుంచి కడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



**తిరుపతి :** వైఎస్ఆర్ జిల్లా దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 10 నుంచి 18వ తేదీ వరకు వార్షిక నిర్వహిస్తున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు.

ఇందుకోసం ముందుగా ఈనెల 9న సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరు గుతుందని తెలిపారు.10వ తేదీ ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు. 15న స్వామివారి కల్యాణోత్సవం, 19న పుష్పయాగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహి ంచనున్నామని పేర్కొ న్నారు.బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు..10వ తేదీ ఉదయం ధ్వజారో హణం, రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి, పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనవి ఌస్తారని వివరించారు. 12 ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి సింహ వాహనం, 13న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హను మంత వాహనం, 14న ఉదయం ముత్యపుపందిరి వాహ నం, రాత్రి గరుడ వాహనం, 15న ఉదయం కల్యాణోత్సవం, రాత్రి గజవా హనంపై ఊరేగుతారని తెలిపారు.

16న ఉదయం రథో త్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 17న ఉదయం సర్వభూపాల వా హనం, రాత్రి అశ్వ వాహనం, 18న ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు.

# స్కూల్ వ్యాన్, లారీ ఢీ.. పలువురు విద్యార్థులకు గాయాలు



**లక్నో :** లారీని స్కూల్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అందులోని విద్యార్థులంతా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం హైవేపై వెళుతున్న స్కూల్ వ్యాన్, లారీ ఢీకొన్నాయి. దీంతో వ్యాన్‌లో ఉన్న విద్యార్థులంతా గాయపడ్డారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే అంబులెన్స్‌లను రప్పించారు. స్పందించిన స్థానికులు గాయపడిన విద్యార్థులను అంబులెన్స్‌లోకి చేర్చి ఆసుపత్రికి తరలించారు. కొందరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కాన్పూర్‌లోని జీపీఆర్డీ కాలేజీకి చెందిన వ్యాన్‌గా గుర్తించారు.కాగా, రోడ్డు ప్రమాదం జరిగిన చోట పరిస్థితి భయంకరంగా ఉంది. పిల్లల స్కూల్ బ్యాగులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. అక్కడ అంతటా రక్తం మరకలు ఉన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# అల్వాల్‌లో డీసీఎం వ్యాన్ బీభత్సం.. బాలుడు మృతి

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ అల్వాల్‌లో గురువారం మధ్యాహ్నం డీసీఎం వ్యాన్ బీభత్సం సృష్టించింది. అల్వాల్‌లోని ఓ సూపర్ మార్కెట్‌కు సరుకులతో వచ్చిన డీసీఎం ఒక్కసా రిగా అదుపుతప్పింది. పాదచారులపైకి దూ సుకెళ్లింది డీసీఎం.దీంతో రోడ్డుపై నడు చుకుంటూ వెళ్తున్న తల్లీకుమారులను ఢీకొ ట్టిం ది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తిరు పాల్ (9)ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. తల్లి గాయాలతో చికిత్స పొందుతోంది. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలు ముకున్నాయి. ఇక ప్రమాదం జరిగిన వెంటనే డీసీఎం డ్రైవర్ ఘటనాస్థలి నుంచి పరారీ అయ్యాడు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ప్రకటనలకు పరిమితం కావొద్దు..

## కులగణన చేసి చూపించాలి



**హైదరాబాద్ :** గవర్నర్ ప్రసంగంలో బీసీ కుల గణనఅంశాన్ని ప్రస్తావించడాన్ని స్వాగ తిస్తున్నామని, కానీ కేవలం ప్రకటనలకు పరిమితం కాకుండా కులగణన చేసి చూపిం చాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ (యూపీఎఫ్) కన్వీనర్ గట్టు రామచందర్ రావుకో కన్వీనర్ బొల్ల శివ శంకర్, యూత్ కన్వీనర్ ఆలకుంట హరి డిమాండ్ చేశారు. గురువారం వారు హైదరాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ.. కంటితుడుపు చర్యగా భావించి కులగణనను విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.మాటలు చెప్పి మైమరిపించడం సరికాదని, చేతల్లో చేసి చూపించాలని సూచించారు. కులగణన ఏ విధంగా చేయబోతున్నారు, గడువు ఎంత, విధివిధానాలు ఏమిటి వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, లేవంటే ఎన్నికలు జరగనిచ్చే సమస్యే లేదని తేల్చిచెప్పారు. 2011లో కేంద్రం యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి చేపట్టిన కులగణన నివేదికను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.అలాగే, 2015లో కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేశారని, కానీ ఆ తర్వాత 2018లో ఒకసారి, 2023లో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ అప్పటి నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టడం లేదని ఎండగట్టారు. అలాగే, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని, ఈ బడ్జెట్ సమావేశాల్లోనే దానిపై నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించక తప్పదని తేల్చిచెప్పారు.

# మళ్లీ 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి గౌతం అదానీ..

**న్యూఢిల్లీ :**అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ ఏడాది తర్వాత 100 డాలర్ల క్లబ్‌లో చేరారు. గతేడాది ప్రారంభంలో అదానీ గ్రూప్‌పై షార్ట్ షెల్లింగ్ కంపెనీ హిండర్ బర్గ్ రీసెర్చ్ తీవ్ర ఆరోపణలు చేసింది. స్టాక్ మార్కెట్లలో అవకతవకలు, మోసాలతో గౌతం అదానీ వ్యక్తిగత సంపద 2.7 బిలియన్ డాలర్ల నుంచి 100.7 బిలియన్ డాలర్లకు పెరిగిందని హిండెన్ బర్గ్ ఆరోపించిన నేపథ్యంలో ఆయన వ్యక్తిగత సంపద, అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. హిండెన్ బర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ నిరాకరించింది.అదానీ గ్రూప్ ఫ్లాగ్ షిప్ సంస్థ అదానీ ఎంటర్ ప్రైజెస్ షేర్ వరుసగా ఎనిమిదో రోజు (బుధవారం) పుంజుకున్నది. నికర లాభాల్లో 130 శాతం పురోగతి సాధించినట్లు ప్రకటించడంతో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేర్ పెరిగింది. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతం అదానీ 12వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ 11వ స్థానంలో కొనసాగుతున్నారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తెలిపింది.ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద ఈ నెల ప్రారంభంలో గరిష్ట రికార్డు స్థాయికి చేరుకోగా, 2022 నాటి గరిష్ట రికార్డు కంటే గౌతం అదానీ వ్యక్తిగత సంపద 50 బిలియన్ డాలర్లు తక్కువే కొనసాగుతున్నది. 101 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో గౌతం అదానీ 12వ స్థానానికి చేరుకున్నారు. 2022లో 150 బిలియన్ డాలర్లతో కొనసాగిన గౌతం అదానీ వ్యక్తిగత సంపద.. హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో సుమారు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోవడంతోపాటు తొలి 25 మంది కుబేరుల జాబితాలో ఆయన స్థానం కోల్పోయారు.



# మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. బైకును ఢీకొన్న లారీ, ఇద్దరు మృతి




**హైదరాబాద్ :** మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైకును లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గా యపడ్డారు. ఈ విషాదకర సంఘటన బెల్లంపల్లి మండలం కన్నాలవద్ద చోటు చేసు కుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని తరలించారు.

# పేటీఎంపై ఆంక్షలు ఎందుకు విధించామంటే..

## ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పిన వివరాలివి..!

**న్యూఢిల్లీ :** ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ 'పేటీఎం'.. దాని అనుబంధ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)కు బ్యాంకింగ్ లావాదేవీల నిర్వహణకు రెగ్యులేటరీ నిబంధనలు అమలు చేసేందుకు సరిపడా సమయం ఇచ్చామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. కానీ పరిస్థితి మెరుగు పడలేదన్నారు. బాధ్యతాయుతమైన నియంత్రణ సంస్థగా నిబంధనలను పాటించని సంస్థ 'పేటీఎం'పై నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. మూడు రోజులుగా జరిగిన ద్రవ్య పరపతి కమిటీ (ఎంపీసీ) సమీక్షా నిర్ణయాలను గురువారం శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా పేటీఎం నిబంధనల ఉల్లంఘనపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు.కొన్ని రోజులుగా ప్రజల నుంచి పలు ప్రశ్నలు తమకు వస్తున్నాయని, వాటిని పరిగణనలోకి తీసుకుని వచ్చేవారం ఫ్యాక్ట్ షీట్ విడుదల చేస్తామని శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణతోపాటు వ్యవస్థలో సుస్థిరత లక్ష్యంగా తమ చర్యలు ఉంటాయన్నారు. రెగ్యులేటరీ నిబంధనల అమలులో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. 'పేటీఎం' ఒక సంస్థ మాత్రమేనని, మొత్తం ఫిన్ టెక్ సర్వీస్ రంగం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.శక్తికాంత దాస్‌తోపాటు మీడియా సమావేశంలో పాల్గొన్న ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్ జే మాట్లాడుతూ పేటీఎం నిరంతరం నిబంధనలను ఉల్లంఘించడం వల్లే రెగ్యులేటరీ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. కొన్ని నెలలు, కొన్ని సందర్భాల్లో ఏండ్ల తరబడి చర్చల తర్వాత ఆంక్షలు విధించినట్లు చెప్పారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకు కొంత సమయం కూడా కేటాయించామన్నారు. రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందు వల్ల ఫిబ్రవరి 29 నుంచి



ఖాతాదారుల నుంచి డిపాజిట్ల స్వీకరణ, క్రెడిట్ రుణ పరపతి, టాపప్ రుణ పరపతి కల్పించరాదని ఆర్బీఐ గత నెల 31న ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# 27 ఏళ్లకే బిలియనీర్.. ఆ ఇండియన్

# 90 రోజుల్లో ఎంత సంపాదించాడో తెలుసా

**న్యూఢిల్లీ:** ఇతని పేరు పెరల్ కపూర్. వయసు 27 ఏళ్లు. భారత యువ బిలియనీర్ ఈయన రికార్డుల్లోకెక్కాడు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీ బాటలోనే ఈయన ప్రయాణిస్తున్నాడు. చాలా తక్కువ సమయంలోనే పెరల్ కపూర్ కోటీశ్వరుడయ్యాడు. 2023 మే నెలలో జైబర్ 365 అనే స్టార్టప్‌ను ఈయన మొదలుపెట్టాడు. వెబ్3, ఏఐ ఆధారిత ఓఎస్ స్టార్టప్ కంపెనీ అది. రిటేల్ సెక్టార్‌లో ఈ స్టార్టప్ ఓ సంచలనం సృష్టించింది. కేవలం మూడు నెలల్లోనే యూనికార్న్ స్టాటస్‌ను సంపాదించింది. బిలియన్ల డాలర్లు విలువ చేసే కంపెనీని యూనికార్న్‌గా గుర్తిస్తారు.జైబర్ 365 కంపెనీ ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉన్నది. గుజరాత్‌లోని అహ్మాదాబాద్ నుంచి దీని ఆపరేషన్స్ జరుగుతుంటాయి. భారత్‌తో పాటు ఆసియాలో వేగంగా వృద్ధి చెందుతున్న యూనికార్న్ కంపెనీగా దీనికి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం ఈ కంపెనీ విలువ సుమారు1.2 బిలియన్లు డాలర్లుగా ఉంది. అంటే సుమారు రూ.9840 కోట్లు అన్నమాట.

పెరల్ కపూర్‌కు జైబర్ 365 కంపెనీలో 90 శాతం షేర్లు ఉన్నాయి. అంటే తాజా సమాచారం ప్రకారం ఆ కంపెనీకి చెందిన సుమారు 9129 కోట్లు ఆయన వద్దే ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ స్టార్టప్‌కు 100 మిలియన్ల డాలర్ల నిధులు వచ్చాయి. దాంట్లో 8.3 శాతం పెట్టుబడులు ఎస్రామ్, ఎంరామ్ గ్రూపు నుంచ్చే వచ్చాయి.లండన్‌లోని క్వీన్ మేరి యూనివర్సిటీలోని ఎంఎస్సీ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్ లో కపూర్ గ్రాడ్యుయేట్ అయ్యారు. వెబ్3 టెక్నాలజీతో కపూర్‌ను ఓ గొప్ప ఆవిష్కర్తగా గుర్తిస్తారు. జైబర్ 365 స్టార్ట్ చేయడానికి ముందు ఏఎంపీఎం స్టోర్‌లో ఫైనాన్సియల్ అడ్వైజర్‌గా, ఆంటైర్ సొల్యూషన్స్‌లో బిజినెస్ అడ్వైజర్‌గా పనిచేశాడు. బ్లాక్‌చైన్, ఏఐ, సైబర్‌సెక్యూర్టీ



లాంటి టెక్నాలజీలకు భవిష్యత్తు ఉంటుందని పెరల్ కపూర్ తెలిపారు.

# మనుషుల్ని అర్థం చేసుకునే కంప్యూటర్లపై కసరత్తు

## : ఏఐ సాధికారతపై సత్య నాదెళ్ల కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:**భారత్ సహా ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏఐపై పట్టు సాధించాలని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఆకాంక్షించారు. బెంగళూర్‌లో గురువారం జరిగిన మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్ ఈవెంట్‌లో డెవలపర్లను ఉద్దేశించి టెక్ దిగ్గజం కీలక వ్యాఖ్యలు చేశారు. కంప్యూటర్లను మనం అర్థం చేసుకోవడం కాకుండా మనల్ని అవి అర్థం చేసుకునే డివైజ్‌లను సృష్టించడం గురించి సత్య నాదెళ్ల కీలకోపన్యాసంలో ప్రస్తావించారు.మైక్రోసాఫ్ట్ క్లౌడ్, జనరేటివ్ ఏఐ సేవలు డెవలపర్లకు అందించే సాయం గురించి ఆయన వివరించారు. మైక్రోసాఫ్ట్ సర్వీసుల ఊతంతో ప్రపం చవ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ మరింత సాధికారికంగా తయారుచేసే టెక్నాలజీని అందుబాటులోకి తీసుక రావాలన్న ఆకాంక్షను సత్య నాదెళ్ల పంచుకున్నారు. మైక్రోసాఫ్ట్ అజ్యూర్‌ను విస్తరిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రకటిస్తూ భారతీయుల్లో అత్యధిక డెవలపర్లకు సాధికారత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. భారత్‌లో డెవలపర్లు, ఎన్‌జీవోలు, స్టార్టప్‌లకు కోపైలట్ సహా ఇతర మైక్రోసాఫ్ట్ ఉత్ప త్తులు అందిస్తున్న సేవల గురించి సత్య నాదెళ్ల సహా మైక్రోసాఫ్ట్ ఉన్నతాధికారులు వివరి ంచారు.ఇక భారత్‌లో డెవలపర్లకు సంబంధించి సత్య నాదెళ్ల కొన్ని ఆసక్తికర గణాంకాలు, భవిష్యత్ అంచనాలను పంచుకున్నారు. గిట్‌హబ్‌పై మోస్ట్ జనరేటివ్ ఏఐ ప్రాజెక్ట్‌ను క్రియేట్ చేసిన ప్రపం చంలో రెండో అతిపెద్ద కమ్యూనిటీగా భారత్ సత్తా చాటిందని వివరించారు. మైక్రోసాఫ్ట్ అజ్యూర్ భారత్‌లో మరిన్ని ప్రాంతాల్లో త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దేశంలో మెరుగైన ఏఐ మౌలిక




వసతులను నిర్మించే దిశగా తమ కంపెనీ కసరత్తును కొనసాగిస్తోందని సత్య నాదెళ్ల వివరించారు.

# అధిక వడ్డీ ఎఫ్‌డీకి ఆఖరి ఛాన్స్ దాదాపు రెండేండ్ల

# నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు

**హైదరాబాద్:** దాదాపు రెండేండ్ల నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు మరింత పెరిగే అవకాశం లేదని, గరిష్ఠ వడ్డీ రేటుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) చేయడానికి ఇదే చివరి ఛాన్స్ అని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వ్‌బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయాల్ని గవర్నర్ శక్తికాంత్ దాస్ ఫిబ్రవరి 8న వెల్లడించనున్న నేపథ్యంలో నిపుణులు వారి అంచనాల్ని వివరించారు. గురువారం నాటి పాలసీ సమీక్షలో ఆర్బీఐ వడ్డీ రేట్లను యథాతథంగా అట్టిపెడుతుందని, కానీ ఇదే తీరు ఎక్కువ కాలం కొనసాగబోదని అన్నారు.తదుపరి రోజుల్లో ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉన్నందున, ఎఫ్‌డీలపై అధికవడ్డీ ఆశించేవారికి ఇదే తగిన తరుణం అని చెప్పారు. ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా బ్యాంకులు వాటి డిపాజిట్, రుణ రేట్లను నిర్ణయించుకుంటాయి. రెపోను పెంచినపుడు ఎఫ్‌డీ రేట్లను పెంచడం, తగ్గించినపుడు కోత పెట్టడం చేస్తుంటాయి. వరుసగా పలు దఫాలు 250 బేసిస్ పాయింట్ల (2.5 శాతం) మేర రెపో రేటును పెంచిన ఆర్బీఐ 2023 ఫిబ్రవరి నుంచి అదేస్థాయి వద్దే కొనసాగిస్తున్నది. ఇప్పుడది 6.5 శాతం ఉంది.ఎప్పుడు తగ్గుతాయి?ప్రస్తుతానికి ఆర్బీఐ యథాతథ వడ్డీ రేట్ల పాలసీని కొనసాగించినా, విధాన వైఖరిని వెల్లడించే పదం ద్వారా రేట్లు త్వరలో తగ్గుతాయా? లేక తగ్గవా అనే అంశంపై ఒక అంచనాకు రావచ్చని విశ్లేషకులు చెపుతున్నారు. గురువారం నాటి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ రేట్లు, వైఖరి..రెండింటినీ మార్చబోదని బ్యాంక్



ఆఫ్ బరోడా చీఫ్ ఎకానమిస్ట్ మదన్ సబ్నవీస్ చెప్పారు. అధిక ద్రవ్యోల్బణంతో ఆర్బీఐ ఆందోళన చెందుతున్నదని, ఇది తగ్గుముఖం పడుతుందన్న అంచనాలకు వస్తే కేంద్ర బ్యాంక్ తన వైఖరిని మార్చుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ కేర్‌ఎడ్జ్ పేర్కొంది. డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠస్థాయి 5.7 శాతాన్ని అందుకోవడంతో పాటు ఆహారోత్పత్తుల ధరలు రెండంకెల్లో పెరిగాయి.ఇటీవలి పాలసీ ప్రకటనలో ఆర్బీఐ 'విత్‌డ్రాయిల్ ఆఫ్ అకామిడేషన్' అనే పదం వాడుతున్నది. అంటే సరళ పాలసీ విధానాన్ని ఉపసంహరిస్తున్నామని చెప్పడం. దీనిని తాజా ఎంపీసీ సమీక్షలో 'న్యూట్రల్' మార్పుచేస్తే, అధిక వడ్డీ రేట్లు ఇక ఉండవన్న సంకేతాలు ఇవ్వడమే. మార్చి మధ్యనాటికల్లా రబీ పంట మార్కెట్లోకి రావడంతో ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పడతాయని, మరోవైపు ఆర్థికాభివృద్ధికి సైతం ఊతం అందించాల్సి ఉన్నందున ఫిబ్రవరి పాలసీ సమీక్షలో ఆర్బీఐ తన వైఖరిని 'న్యూట్రల్'లోకి మార్చుకుంటుందని అంచ నా వేస్తున్నట్టు కేర్ ఎడ్జ్ వివరించింది.ఇవే గరిష్ఠ రేట్లురుణ డిమాండ్‌కు తగ్గ డిపాజిట్ల వృద్ధి కొరవడటంతో బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యత తక్కువగా ఉన్నదని, దీంతో త్వరలో స్వల్పకాలిక ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లు పెరిగినప్పటికీ, దీర్ఘకాలిక ఎఫ్‌డీలకు ఇప్పటికే గరిష్ఠ రేట్లు అని, మరింత పెరిగే అవకాశం లేదని ఫిజ్‌డమ్ రీసెర్చ్ అంచనా వేసింది. అలాగే ఈ ఏడాది మధ్య నుంచి ప్రపంచ దేశాల్లో కేంద్ర బ్యాంక్‌లు వడ్డీ రేట్లను తగ్గిస్తాయన్న సంకేతాలు ఇప్పటికే వెలువడ్డాయి. జనవరి పాలసీ సందర్భంగా యూఎస్ ఫెడ్ 2024లో మూడు దఫాలు వడ్డీ రేట్ల కోతలు ఉంటాయని సూచించింది.ఈ నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిజర్వ్‌బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్టు కేర్‌ఎడ్జ్ తెలిపింది. అప్పటికి ద్రవ్యోల్బణం సైతం 4 శాతానికి దిగివస్తుందని పేర్కొంది. ఇదే అభిప్రాయాన్ని ల్యాడర్‌అప్ వెల్త్ మేనేజ్‌మెంట్ ఎండీ రాఘవేంద్ర నాథ్ వ్యక్తం చేస్తూ యూఎస్ ఫెడ్ రేట్ల కోత ప్రారంభించినపుడు ఆర్బీఐ సైతం ఊరటచెందుతుందని, రుతుపవనాలు సాధారణంగా ఉంటే వచ్చే ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో రేట్లు తగ్గే ఛాన్స్ ఉందన్నారు. రేట్ల తగ్గింపు కనుచూపు మేరలోనే అవుతుందని చెప్పారు.

## టెస్లా ఉద్యోగులపై వేటుకు మస్క్ కసరత్తు




**న్యూఢిల్లీ:**టెస్లా సీఈవో ఎలన్ మస్క్ కంపెనీలో కొలువుల కోతకు తెగబడవచ్చనే వార్తలు ఊపందుకున్నాయి. ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన అనంతరం మైక్రోబ్లాగింగ్ సైట్‌లో పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేసిన మస్క్ తాను నిర్వహించే ఇతర కంపెనీల ఉద్యోగులను సాగనంపనున్నారనే వార్తలు పెద్దగా ఎవరినీ ఆశ్చర్యానికి లోను చేయవని టెక్ విశ్లేషకులు చెబుతున్నారు.కంపెనీ కార్యకలాపాలకు ఏయే జాబ్ రోల్స్ కీలకమనే అంశాలను టెస్లా మదింపు చేస్తుండటంతో భారీ లేఆఫ్స్ తప్పవనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతి ఉద్యోగి కంపెనీకి తోడ్పడే తీరుపై మదింపు చేయాలని అమెరికాలో టెస్లా మేనేజర్లను కంపెనీ కోరిందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ పేర్కొంది.టెస్లా విక్రయాల వృద్ధి మందగించడంతో ఎలన్ మస్క్ కంపెనీలో వ్యయ నియంత్రణ చర్యలపై దృష్టి సారించారని సమాచారం. కఠిన నిబంధనలను పాటించని పక్షంలో వేటు తప్పదని గతంలో ట్విట్టర్ ఉద్యోగులకు అల్టిమేటం జారీ చేసిన మస్క్ ఎలాంటి సంక్లిష్ట నిర్ణయాలు తీసుకోవడంలోనూ రాజీపడరనే పేరుండటంతో టెస్లాలో కొలువుల కోత ఎటు దారితీస్తుందోనని ఉద్యోగుల్లో గుబులు రేగుతోంది.

## వడ్డీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్న ఆర్బీఐ



**హైదరాబాద్:** కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచింది. అందరూ ఊహిం చినట్టుగానే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ఉన్న 6.50 శాతం వద్దనే ఉంచాలని గురువారం జరిగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లో నిర్ణయించింది. ద్రవ్యపరపతి విధాన సమీక్షకు సంబంధించిన నిర్ణయాలను ఈ సందర్భంగా గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. విశ్లేషకుల అంచనాలను మించి భారత దేశ వృద్ధి రేటు నమోదవుతుందని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ తెలిపారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరం గా ఉంటుందని అంచనా వేశారు.కాగా, దాదాపు రెండేండ్ల నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. దీంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి రెపోరేటులో ఆర్బీఐ ఎలాంటి మార్పు చేయడం లేదు.

ఈ క్రమంలోనే ఇవాళ జరిగిన ఎం పీసీ సమీక్షలోనూ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. తా జా నిర్ణయంతో ఆర్బీఐ పాలసీ రేట్లతో ఎలాంటి మార్పు చేయకుండా స్థిరంగా ఉం చ డం ఇది ఆరోసారి కావడం గమనార్హం. అయితే.. వడ్డీ రేట్లను ఎక్కువ రోజులు ఇలాగ కొనసాగవని.. తదుపరి రోజుల్లో ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## భారత్‌కు ఏఐలో శిక్షణ నానాటికి

### కృత్రిమ మేధస్సు వినియోగం



**ముంబై :** నానాటికి కృత్రిమ మేధస్సు వినియోగం, అవసరం పెరుగుతున్న నేపథ్యంలో దానిపై దేశీయ యువతకు గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే 2025కల్లా 20 లక్షల మంది భారతీయులకు ఏఐపై నైపుణ్యం పెరిగేలా ట్రైనింగ్ ఇవ్వబోతున్నట్టు మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో, భారత సంతతికి చెందిన సత్యా నాదెళ్ల చెప్పారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన భారత్‌కు వచ్చారు. బుధవారం ఇక్కడ మాట్లాడుతూ.. ఈ కొత్త తరం టెక్నాలజీ అందరికీ సమానమైన వృద్ధిని అందివ్వగలదని అభిప్రాయపడ్డారు. 2025 నాటికి దేశంలో ఏఐ జీడీపీ 500 బిలియన్ డాలర్లను చేరగలదని అంచనా వేశారు. అలాగే ఓవరాల్ జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందన్న ఆశాభావాన్ని కనబర్చారు.ఏఐ రెగ్యులేషన్‌కు ఒక్కటై కదలాలికృత్రిమ మేధస్సు నియంత్రణకు సంబంధించి నియమ, నిబంధనల్ని సిద్ధం చేయడానికి భారత్, అమెరికా సహకారం తప్పనిసరి అని, అందుకు ఇరు దేశాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సత్యా నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఇక అంతకుముందు టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌ను నాదెళ్ల కలిశారు. ఎయిర్ ఇండియాలో ఏఐ వినియోగంపై స్పందించారు. ఐటీసీ, అర్వింద్ సంస్థలతోపాటు ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా ఏఐ టూల్స్‌ను వాడుతున్నట్టు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కాగా, ఎస్బీఐ చైర్మన్ దినేశ్ ఖారాతోనూ ఆయన ఈ టూర్ లో భాగంగా భేటీ కావాల్సి ఉన్నది. తెలుగువారైన సత్యా నాదెళ్ల పదేండ్ల క్రితం 2014 ఫిబ్రవరి 4న మైక్రోసాఫ్ట్ సీఈవోగా ఎన్నికైన విషయం తెలిసిందే.

## నాదర్‌గుల్ డీపీఎస్‌లో విద్యార్థినికి

### పీఈటీ లైంగిక వేధింపులు



**హైదరాబాద్ :** నాదర్‌గుల్ డీపీఎస్(ఢిల్లీ పబ్లిక్ స్కూల్)లో పీఈటీ వికృత చేష్టలు బయటపడ్డాయి. 13 ఏండ్ల వయసున్న ఓ విద్యార్థినిని లైంగికంగా వేధించినట్లు పీఈటీపై ఆరోపణలు వచ్చాయి. ఆ విద్యార్థిని పట్ల ప్రతి రోజు అసభ్య కరంగా ప్రవర్తించడంతో పాటు తమకు ఫోన్ చేసి వేధింపులకు గురి చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు పీఈటీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.నెల రోజుల క్రితమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రకాశ్ అనే వ్యక్తి పీఈటీగా నియామకం అయ్యాడు. అయితే బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు వివరాలు గోప్యంగా ఉంచారు. విచారణ అనంతరం ప్రకాశ్‌పై చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

## ఏపీలో రాజ్యసభ అభ్యర్థుల పేర్లను

### ఖరారు చేసిన వైసీపీ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల పేర్లను వైసీపీ ఖరారు చేసింది. విజయవాడ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. వైసీపీ నాయకులు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గొల్ల బాబురావు మేడా రఘునాథ్‌రెడ్డి రాజ్యసభ సభ్యులుగా పోటీ చేస్తారని వెల్లడించారు.ఏపీలో మొత్తం 175 స్థానాలకు గాను 151 మంది వైసీపీ శాసన సభ్యులు గెలుపొందారు. మరో 23 చోట్ల టీడీపీ గెలుపొందగా ఒక చోట జనసేన అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్న సీఎం రమేశ్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పదవీ కాలం ఏప్రిల్‌లో ముగియనుంది.దేశవ్యాప్తంగా ఖాళీ అయిన స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసింది.

## ఇండియన్ వెల్స్ మాస్టర్స్‌లో నాదల్, జకోవిచ్.. కుర్రాళ్లకు చెక్ పెడతారా..?



స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్ రఫెల్ నాదల్ మెగా టోర్నీకి సిద్ధమవుతున్నారు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో టైటిల్ పోరుకు ముందే ఇంటిదారి పట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో బరిలోకి దిగనున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్ యువకెరటం కార్లోస్ అల్కరాజ్‌లు వీళ్లకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు.మహిళల విభాగంలో ఆస్ట్రేలియా ఓపెన్ చాంపియన్ అరినా సబలెంక ఇగా స్వియటెక్ ఫేవరెట్లుగా పోటీ పడనున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3 నుంచి 17వ తేదీ వరకు క్యాలిఫోర్నియాలో జరుగనుంది.ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అదరగొడతాడనుకున్న నాదల్ గాయం కారణంగా మధ్యలోనే టోర్నీ నుంచి వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న అతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటీపీ 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు.జన్నిక్ సిన్నర్, జకోవిచ్ మరోవైపు ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో సెమీఫైనల్లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని ఆరంభించాలనే కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకోవిచ్‌కు మంచి రికార్డు ఉంది. అతడు ఆరుసార్లు చాంపియన్‌గా నిలిచాడు. అయితే.. సిన్నర్, అల్కరాజ్‌లు బరిలోకి దిగుతుండడంతో ఈసారి టైటిల్ ఎవరు కొల్లగొడతారు? అనేది ఆసక్తికరంగా మారింది.

## టీ20ల్లో మిల్లర్ విధ్వంసం.. 10 వేల రన్స్ కొట్టిన సఫారీ చిచ్చరపిడుగు



పొట్టి క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఆటగాడు డేవిడ్ మిల్లర్ రికార్డు సృష్టించాడు. 10 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. స్వదేశంలో జరుగుతున్న ఎస్ఏ20 రెండో సీజన్‌లో మిల్లర్ ఈ ఫీట్ సాధించాడు. పార్ల్ రాయల్స్ ఆడుతున్న మిల్లర్ బుధవారం జోబర్గ్ సూపర్ కింగ్స్ జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో మిల్లర్ 47 రన్స్ కొట్టాడు. దాంతో టీ20ల్లో పరుగుల మైలురాయికి చేరుకున్న తొలి దక్షిణాఫ్రికా ఆటగాడిగా మిల్లర్ చరిత్రపుటల్లోకెక్కాడు.ఈ ఫీట్‌తో అతడు వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్, భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ()ల సరసన చేరాడు. మొత్తంగా ఈ ఫార్మాట్‌లో 10 వేల రన్స్ కొట్టిన 12 క్రికెటర్‌గా ఈ చిచ్చరపిడుగు గుర్తింపు సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక రన్స్ కొట్టిన సఫారీ క్రికెటర్లలో మిల్లర్ అగ్రస్థానంలో నిలవగా.. మాజీ కెప్టెన్ డివిలియర్స్ ఫాఫ్ డూప్లెసిస్ 9 వేల పరుగులు సాధించారు.క్రిస్ గేల్, విరాట్ కోహ్లీపొట్టి క్రికెట్‌లో 10 వేల పరుగులు చేసిన 12 మందిలో క్రిస్ గేల్ టాప్ ర్యాంక్‌లో ఉన్నాడు. ఈ మాజీ విధ్వంసక ఓపెనర్ ఖాతాలో 14,562 రన్స్ ఉన్నాయి. పాక్ మాజీ ఆల్‌రౌండర్ 13,077 రన్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. కీరన్ పోలార్డ్(12,577), అలెక్స్ హేల్స్(12,002), విరాట్ కోహ్లీ(11,994), డేవిడ్ వార్నర్(11,860), అరోన్ ఫించ్(11,458), రోహిత్ శర్మ(11,156), జోస్ బట్లర్(11,146), కొలిన్ మన్రో(10,602), జేమ్స్ విన్సే(10,019)లు పది వేల పరుగుల వీరుల జాబితాలో ఉన్నారు.విధ్వంసక ఇన్నింగ్స్‌కు పెట్టింది పేరైన మిల్లర్ టీ20 లీగ్స్‌లో దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్‌తో పాటు ఎస్ఏ 20లోనూ పరుగుల వరద పారిస్తున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్న మిల్లర్ 16వ సీజన్‌లో దంచి కొట్టాడు. 16 మ్యాచుల్లో 259 రన్స్ కొట్టాడు. నిరుడు గుజరాత్ ఫైనల్ చేరినప్పటికీ.. చెన్నై సూపర్ కింగ్స్ డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.

## బ్రాండ్‌లను కాదని బాల్యస్నేహితుడికి భరోసాగా.. ధోనీ కొత్త బ్యాట్ చూశారా..!

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కెరీర్‌లో చివరి ఐపీఎల్ సిద్ధమవతున్నాడు. టోర్నీకి నెల రోజులే ఉండడంతో మహీ భాయ్ ప్రాక్టీస్ వేగం పెంచాడు. తాజాగా రాంచీలో అతడు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. అందులో ధోనీ కొత్త లోగో ఉన్న బ్యాటుతో కనిపించాడు. అలాగని అది ఏ పెద్ద కంపెనీ లోగోను అనుకుంటే పొరపడినట్టే. మరి ఆ బ్యాటుపై ఉన్న స్టిక్కర్ ఏ కంపెనీది కాదు. ఆ స్టిక్కర్ మీద అతడి స్నేహితుడి షాపు పేరు రాసి ఉంది. బాల్యమిత్రుడికి సాయం చేయాలనే ఉద్దేశంతో అతడి




షాప్ పేరుతో ఉన్న స్టిక్కర్ అతికించిన బ్యాటుతో మహీ ప్రాక్టీస్ చేశాడు.ధోనీ చిన్నప్పటి స్నేహితుడికి 'ప్రైమ్ స్పోర్ట్స్'అనే షాప్ ఉంది. అందులో అన్ని రకాల క్రికెట్ కిట్తో పాటు జెర్సీలు, ఇతర ఆట సామగ్రి లభిస్తాయి. దాంతో, తన మిత్రుడి దుకాణానికి మరింత పాపులారిటీ తేవడం కోసం ధోనీ.. ప్రైమ్ స్పోర్ట్స్ స్టిక్కర్ ఉన్న బ్యాటుతో ప్రాక్టీస్ చేశాడు. ఇంకేముంది.. క్షణాల్లో ఆ ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్‌గా మారాయి.టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోనీ.. తన కెరీర్‌లో చాలా కంపెనీల లోగో ఉన్న బ్యాట్‌లు ఉపయోగించాడు. కానీ, అతడు స్నేహితుల దుకాణం పేరున్న బ్యాటుతో కనిపించడం మాత్రం ఇదే తొలిసారి. దాంతో, ప్రైమ్ స్పోర్ట్స్ బ్యాటుతో ధోనీ ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూసినవాళ్లంతా.. అందుకే ధోనీ ప్రత్యేకం అంటూ కామెంట్లు పెడుతున్నారు.అంతర్జాతీయ క్రికెట్‌కు 2020లో వీడ్కోలు పలికిన మహీ భాయ్.. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన ముద్ర వేశాడు. 16వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ఖు ఐదో ట్రోఫీ కట్టబెట్టి సారథిగా తన సత్తా తగ్గలేదని మరోసారి చాటుకున్నాడు. 41 ఏండ్ల వయసులోనూ చెక్కుచెదరని ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్న మహీ 17వ సీజన్‌తో ఐపీఎల్‌కు గుడ్ బై పలికే చాన్స్ ఉంది.

## ప్రాక్టీస్ మొదలెట్టిన ఇషాన్.. జట్టులోకి వచ్చేది అప్పుడేనా..?

భారత యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ అభిమానులకు గుడ్‌న్యూస్. మూడు నెలలుగా ఆటకు దూరమైన ఈ డాషింగ్ ఓపెనర్ మళ్లీ మైదానంలో దిగాడు. మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టిన అతడు వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. వరల్డ్ కప్ తర్వాత దేశవాళీ క్రికెట్‌పాటు ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన అతడు బరోడా స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. అక్కడి కిరణ్‌మోరే అకాడమీ వికెట్ కీపింగ్‌లో రాటుదేలుతున్నాడు.టీమిండియా ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యాలతో కలిసి ఈ యంగ్‌స్టర్ తన బ్యాటింగ్ స్కిల్స్‌ను మెరుగుపర ుచుకుం టున్నాడు. ఈ విషయాన్ని తాజాగా మాజీ క్రికెటర్ కిరణ్‌మోరె వెల్లడించాడు. 'అవును.. ఇషాన్ నా అకాడమీలోనే శిక్షణ తీసుకుంటున్నాడు. కొన్నిరోజులు విశ్రాంతి తీసుకున్న అతడు ఆటపై దృష్టి పెడుతున్నాడు' అని మోరె తెలిపాడు. అయితే.. ఇషాన్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఎప్పుడు ఆడుతాడు? అనేది మాత్రం తెలియాల్సి ఉంది.ఇషాన్ కిషన్‌ఐపీఎల్‌లో ధనాధన్



ఇన్నింగ్స్‌ల ఆడిన ఇషాన్.. టీమిండియా ఓపెనర్‌గానూ సత్తా చాటాడు. వెస్టిండీస్ పర్యటనలో వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలతో రాణించాడు. అయితే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఈ యంగ్‌స్టర్‌కు చోటు దక్కినా.. శుభ్‌మన్ గిల్ రాకతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికైనా సిరీస్ మధ్యలోనే స్వదేశం వచ్చేశాడు.అదేంటో గానీ ఇంగ్ల ండ్‌తో టెస్టు సిరీస్ స్క్వాడ్‌కు సెలెక్టర్లు ఇషాన్‌ను లెక్కలోకే తీసుకోలేదు. అయినా సరే నోరుమెదపని ఇషాన్.. ధ్యానం చేస్తున్న వీడియో పోస్ట్‌తో సరిపుచ్చాడు.

# టీమిండియా క్రికెటర్ల లవ్ స్టోరీ.. ప్రపోజ్ చేశారిలా..!

వాలెంటైన్స్ డే.. ప్రేమ పక్షులకు ఎంతో ముఖ్యమైన రోజు. అందుకే ఫిబ్రవరి నెల రెండో వారంలో ఒక్కో రోజుకి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఫిబ్రవరి 8 ని ప్రపోజ్ డే పిలుస్తారు. ఈ రోజున చాలామంది తమ ప్రేయసికి తమ స్టయిల్లో ప్రపోజ్ చేస్తారు. అందుకు సినిమా హీరోలు, క్రికెటర్లు, సెలబ్రిటీలు ఏమీ అతీతం కాదు. మరి టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, యజ్వేంద్ర చాహల్.. గర్ల్ ఫ్రెండ్స్‌కి ఎలా తమ ప్రేమను తెలియజేశారో తెలుసా..?

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అనుష్కా శర్మ ఒక షాంపూ యాడ్‌లో కలిశారు. అయితే.. కోహ్లీ మరీ ప్రత్యేకంగా అనుష్కకు ప్రపోజ్ చేయలేదట. ఇద్దరి మనసులు కలవడంతో పెండ్లికి సిద్ధమయ్యారు.కోహ్లీ, అనుష్కఅ విరుష్కగా పాపులర్ అయిన ఈ ఇద్దరూ 2017 డిసెంబర్ 11న డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఇటలీలోని ఒక ప్యాలెస్‌లో దాంపత్య జీవితంలో అడుగు పెట్టారు. ఈ జంటకు వామికా అనే కూతురు ఉంది. స్పోర్ట్స్ క్లబ్‌లో..మైదానంలో సిక్సర్లతో విరుచుకపడే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రేమవివాహం. రితికా సజ్‌దే వ్అతడు మనువాడాడు. రోహిత్, రితికాలు.. స్నేహితుల ద్వారా పరిచయ్యారు. తొలి రోజు నుంచే ఈ డాషింగ్ ఓపెనర్ ఆమెపై మనసుపారేసుకున్నాడు.రోహిత్, రితికాఅయితే.. తన మనసులోని మాటను రితికాకు ఓ స్పోర్ట్స్ క్లబ్‌లో చెప్పాడు. 11 ఏండ్ల వయసులో క్రికెటర్‌గా తన జర్నీ మొదలైన బొరివల్లీ స్పోర్ట్స్ క్లబ్‌లో హిట్‌మ్యాన్ ఆమెకు ప్రపోజ్ చేశాడు. మోకాళ్లపై



నిల్చొని ఉంగరం ఇచ్చి ఐ లవ్ యూ అని చెప్పాడు. రోహిత్ ప్రపోజ్ చేసిన తీరుకు ఫిదా అయిన రితికా పచ్చజెండా ఊపేసింది. ఈ జంట 2015లోపెండ్లితో ఒక్కటైంది. వీళ్లకు సమైరా అనే పాప ఉంది.బీచ్‌లో ప్రేమ మాటటీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా భార్య నటాషా స్టాంకోవిక్ బీచ్ సమీపంలో ప్రపోజ్ చేశాడు. సెర్బియాకు చెందిన నటి, మోడల్ అయిన నటాషాలో ప్రేమలో పడిన పాం డ్యా 2020 జనవరిలో తన ప్రేమను తెలియచేశాడు. అది కూడా ఒక చిన్న పడవలో ఇద్దరూ కలిసి ఉన్నప్పుడు.నటాషా, హార్దిక్ పాండ్యాఆ ఏడాది మే నెలలో ఇద్దరూ పెండ్లి చేసుకు న్నా రు. అయితే.. అప్పుడు కరోనా టైమ్ కావడంతో సన్నిహి తుల సమక్షంలోనే మనువాడిన పాండ్యా, నటాషా జంట.. నిరుడు వైభవంగా రెండోసారి పెండ్లి చేసుకుంది. ఈ వేడుకలో వాళ్ల కుమారుడు అగస్త్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.స్టేడియంలో ప్రపోజ్‌భారత పేసర్ దీపక్ చాహంకూడా ఓ ప్రేమ కహానీ ఉంది. ఐపీఎల్ సందర్భంగా అతడు తన ప్రేయసి జయ భరద్వాజ్ ప్రపోజ్ చేశాడు. 2021 అక్టోబర్‌లో చాహర్ స్టేడియంలో ఉన్న భరద్వాజ్ దగ్గరకి వెళ్లి.. మోకాళ్లపై నిలబడి ఉంగురం చూ పించి తన ప్రేమను వ్యక్తం చేశాడు.దీపక్ చాహర్, జయ దాంతో, ఆమె ఒక్కక్షణం ఆశ్చర్యపోగా.. అక్కడ ఉన్నవాళ్లంతా చప్పట్లతో ఇద్దరినీ అభినందించారు. చాహర్, భరద్వాజ్‌లు 2022 జూన్‌లో మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన బౌలర్ అయిన చాహర్ భారత జట్టు తరఫున అద్భుతంగా రాణించాడు.

గాయం కారణంగా జట్టుకు దూరమైన చాహర్ కమ్ బ్యాక్ కోసం చూస్తున్నాడు. డాన్స్ కలిపింది ఇద్దరినీబంతితో బ్యాటర్లను ఇరుకున పెట్టే లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ ఓ లవర్ బా య్. మేటి బ్యాటర్లను సైతం వణికించే చాహల్ డాన్సర్, డెం టిస్ట్ అయిన ధనశ్రీ వర్మప్రేమలో పడ్డాడు. ఆన్‌లైన్ క్లాస్‌ల పేరుతో ఆమెతో పరి చయం పెంచుకున్న చాహల్ కొన్ని రోజు లకే ధనశ్రీకి ప్రపోజ్ చేశాడు. ఆమె కూడా ఓకే చెప్పడంతో ఇద్దరూ 2020 డిసెం బర్ 22న పెండ్లి చేసుకున్నారు.చాహల్, ధనశ్రీఆసియా కప్ ఎన్నో ఆశలు పెట్టుకున్న లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ ని రాశే మిగిలింది. ఐపీఎల్‌లో, విండీస్ సిరీస్‌లో అదరగొట్టినా 17 మంది బృందంలో చోటు దక్కిం చుకోలేకపోయాడు. దా ం తో, ఈ స్టార్ స్పిన్నర్‌కు వరల్డ్ కప్ ఆడాలన్న తన కల చెదరనుందా?

# కోహ్లీనే మా బ్రాండ్ అంబాసిడర్.. తేల్చి చెప్పిన పుమా డైరెక్టర్

ప్రపంచ క్రికెట్‌లో భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ పేరు ఒక బ్రాండ్. కోట్లాది మంది అభిమానగణం ఉన్న విరాట్ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలనే ప్రతి కంపెనీ కోరుకుంటుంది. ఈ రన్ మెషిన్ గత కొన్నాళ్లుగా ప్రముఖ స్పోర్ట్స్ కంపెనీ పుమా ప్రచారకర్తగా కొనసాగుతున్నాడు. అయితే.. గత రెండు మూడు రోజులుగా కోహ్లీ.. పుమాను వీడనున్నాడనే వార్తలు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి.ఎనిమిదేండ్లుగా పుబా అంబాసిడర్‌గా ఉన్న కోహ్లీ.. త్వరలోనే భారత్‌కు చెందిన అజిలిటాస్ స్పోర్ట్స్ కంపెనీతో ఒప్పందం చేసుకోనున్నడనే వార్తలు వినిపించాయి. కానీ, పుమా మేనేజింగ్ డైరెక్టర్ కార్తిక్ బాలగోపాలన్ మాత్రం ఆ వార్తల్ని కొట్టిపారేశాడు. 'కోహ్లీతో పుమా అనుబంధం సుదీర్ఘమైనది. ఆ బంధం కొనసాగుతూనే ఉంటుంది' అని గురువారం బాలగోపాలన్ ఓ ప్రకటనలో తెలిపాడు.విరాట్ కోహ్లీజర్మనీకి చెందిన పుమా కంపెనీ 2017 ఫిబ్రవరిలో కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఆ ఒప్పందంలో భాగంగా అతడికి రూ.110 కోట్లు చెల్లించేందుకు పుమా అంగీకరించింది. కోహ్లీతో పాటు భార్య అనుష్కా శర్మ, బాక్సర్ మేరీ కోమ్, హర్మన్‌ప్రీత్ కౌర్, మహ్మద్ షమీలు భారత్‌లో పుమా ప్రచారకర్తలుగా కొనసాగుతున్నారు.వన్డే వరల్డ్ కప్‌లో సెంచరీలతో రికార్డు నెలకొల్పిన విరాట్.. కొత్తే ఏడాది స్వదేశంలో ఎప్పుడు మైదానంలోకి దిగుతాడో తెలియడం లేదు. అవును.. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఈ స్టార్ బ్యాటర్ ఆడడంపై సందిగ్ధత నెలకొంది. వ్యక్తిగత కారణాలతో మొదట తొలి రెండు టెస్టులు ఆడని విరాట్.. ఇప్పుడు ఏకంగా సిరీస్ మొత్తం దూరమవుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి.తొలి రెండు టెస్టులు ముగియడంతో.. మిగతా మూడు టెస్టులకు బీసీసీఐ రెండు




రోజుల్లో స్క్వాడ్‌ను ప్రకటించనుంది. దాంతో, ఆ లిస్ట్‌లో కోహ్లీ పేరు ఉండాలని ఫ్యాన్స్ కోరకుంటున్నారు. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్ గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఫిబ్రవరి 15వ తేదీన జరుగనుంది.

# అందుకే దక్షిణాఫ్రికా నుంచి స్వదేశానికి.. ఇషాన్ కోపానికి కారణమతడే..?

భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఆటకు దూరమై మూడు నెలలు కావొస్తోంది. దక్షిణాఫ్రికా పర్యటన ఎంపికైన ఈ యంగ్‌స్టర్ అనూహ్యంగా సిరీస్ మధ్యలోనే స్వదేశానికి వచ్చాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ సిరీస్‌కూ దూరమయ్యాడు. అయితే.. సఫారీ సిరీస్ నుంచి ఇషాన్ అర్థాంతరంగా ఇండియా రావడానికి కారణం ఏంటనేది అప్పుడు ఎవరికీ అర్థం కాలేదు. 'ఈ కుర్రాడికి ఏమైంది? ఎందుకు జట్టుకు దూరమయ్యాడు?' అని చాలామంది చర్చించుకున్నారు. కానీ, ఇషాన్ సిరీస్ మధ్యలోనే స్వదేశానికి రావడానికి కారణం లేకపోలేదు.సఫారీలతో టీ20 సిరీస్‌కు జితేశ్ శర్మఎంపిక చేయడం ఇషాన్‌ను బాధించిందట. దాంతో, అక్కడ బెంచ్ మీద కూర్చోవడం ఇష్టం లేక అతడు భారత్‌కు వెళ్లాలని అనుకున్నాడు. తనకు కొన్ని రోజులు బ్రేక్ కావాలని మేనేజమెంట్‌తో చెప్పేసి భారత విమానం ఎక్కాడనే వార్తలు వినిపిస్తున్నాయి.ఇషాన్ కిషన్‌ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన ఇషాన్ కమ్ బ్యాక్ కోసం కష్టపడుతున్నాడు. ఈ డాషింగ్ బ్యాటర్ బరోడా స్టేడియంలో హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యాలతో కలిసి ప్రాక్టీస్ చేస్తున్నాడు. మాజీ వికెట్ కీపర్ కిరణ్‌మోరే అకాడమీ ఇషాన్ రాటుదేలుతున్నాడు.ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున ఇరగదీసిన ఇషాన్.. వెస్టిండీస్ పర్యటనలో అదరగొట్టాడు. వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలతో రాణించాడు. దాంతో వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఈ యంగ్‌స్టర్‌కు చోటు దక్కింది.



# న్యూజిలాండ్ స్టార్ ఆడ్‌రౌండర్‌కు గాయం.. ఐపీఎల్‌కు దూరమయ్యేనా..?

దక్షిణాఫ్రికాతో రెండో టెస్టుకు ముందు న్యూజిలాండ్‌కు పెద్ద షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ గాయపడ్డాడు. ప్రాక్టీస్ సెషన్‌లో మిచెల్ బొటన వేలిగాయమైంది. దాంతో మేనేజ్‌మెంట్ అతడి విశ్రాంతినిచ్చింది. కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టనుంది.దాంతో, ఈ ఆల్‌రౌ ండర్ ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యే అవకాశం ఉంది. ఆడ విల్ ఒ రూర్కీ స్క్వాడ్‌లో కలువనున్నాడు.



అయితే.. రెండో టెస్టుకు మిచెల్ స్థానంలో విల్ యంగ్‌ను ఆడిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. 'మూడు ఫార్మాట్ల స్క్వాడ్‌లో మిచెల్ ఎంతో కీలకమైన ఆటగాడు. ఈ ఏడాది షెడ్యూల్ దృష్ట్యా అతడు రిహాబిలిటేషన్‌లో ఎక్కువ సమయం గడిపేందుకు అనుమతిస్తున్నాం. తర్వాతి మ్యాచులకు అతడు పూర్తిగా కోలుకుంటాడని ఆశిస్తున్నాం' అని హెడ్‌కోచ్ గ్యారీ స్టీడ్ ఓ ప్రకటనలో తెలిపాడు.

### నా 'బలగం' సినిమా అందరూ చూశారు

# మా నాన్న తప్పా.. వేణు ఎమోషనల్

జబర్దస్త్ షోతోపాటు సినిమాలతో కమెడియన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వేణు యెల్దండి ఈ టాలెంటెడ్ కమెడియన్ 'బలగం' సినిమాతో డైరెక్టర్‌గా మారాడని తెలిసిందే. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం పలు అవార్డులు కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమాపై వేణు యెల్దండి తాజాగా ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు.

వేణు తన తండ్రి 24వ వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తుచేసుకుంటూ నా 'బలగం' సినిమా అందరూ చూశారు.. మా నాన్న తప్పా మిస్ యూ నాయిన అంటూ వేణు ఎమోషనల్ అయ్యాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక వేణు సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం టాలీవుడ్ హీరో నానితో సినిమా చేయనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న

## వెన్నెల కిషోర్ 'చారి 111'

టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. బ్రహ్మానందం తర్వాత ఆ స్థాయి కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకుని సినీ పరిశ్రమలో దూసుకుపోతున్నాడు. తెరపై వెన్నెల కిషోర్ కనిపించాడంటే చాలు.. నవ్వు దానంతట అదే వస్తుంది. అంతలా తన కామెడితో చేరువయ్యాడు. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ నటుడు హీరో అవతారమెత్తాడు. వెన్నెల కిషోర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111' ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది.ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాను మార్చి 01న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక పోస్టర్ కూడా విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే ఓ సీటిలో అనుమానాస్పద ఘటనలు జరుగుతుంటాయి. అవి చేధించే రహస్య గూఢచారి పాత్రలో వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిశోర్ సీక్రెట్ స్పైగా కనిపించనుండగా.. మురళి శర్మ స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు. చెన్నై సొగసరి సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుంది. సిమన్ కే కింగ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తుంది.




### సర్వైకల్ క్యాన్సర్‌కు ప్రచారకర్తగా పూనమ్ పాండే..? క్లారిటీ ఇచ్చిన కేంద్రం



సర్వైకల్ క్యాన్సర్‌తనను తాను చనిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రకటించుకొని ప్రముఖ నటి, మోడల్ పూనమ్ పాండే గందరగోళం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలకు ప్రచారకం పూనమ్ పేరును కేంద్రం పరిశీలిస్తో ందన ంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. ఇప్ప టికే కేంద్ర ప్రభుత్వంతో పూనమ్ పాండే, ఆమె టీం చర్చలు జరుపుతోందని జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఈ వార్తలను ఖండించింది. సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహనకు పూనమ్ పాండే పేరు పరిశీలనలో లేదని వెల్లడిం చింది. నటిని బ్రాండ్ అంబాసిడర్‌గా పరిగణించే అవకాశం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం స్పష్టం చేసింది.కాగా, గత శుక్రవారం గర్భా శయ క్యాన్సర్ పూనమ్ పాండే చనిపో యినట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. స్వయంగా నటి టీమే ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. దీంతో పూనమ్ చనిపోయిందని అంతా భావించారు. ఈ మేరకు ఆమె మృతికి సంతాపంగా సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. అయితే అనూహ్యంగా కొందరు నెటిజన్లు ఆమె మృతిపై అనుమానం వ్యక్తం చేశారు.

పూనమ్ తన మరణంతో కొత్త పబ్లిసిటీ స్టంట్ చేస్తోం దంటూ సోషల్ మీడియా మొత్తం చెప్పు కుంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా 'నేను చనిపోలేదు..

# ఆశిష్ రెడ్డి పెళ్ళి రామ్‌చరణ్‌కు ఆహ్వానం

## అందించిన దిల్ రాజు ఫ్యామిలీ

టాలీవుడ్ నిర్మాత దిల్ రాజుమేనల్లుడు అశిష్ రెడ్డి –అద్వైత రెడ్డితో ఏడడుగులు వేయబోతున్నాడని తెలిసిందే. వీరి నిశ్చితార్థం 2023 నవంబర్‌లో జరుగగా.. జైపూర్‌లో జరుగనున్న ఈవెంట్‌లో వివాహ బంధంతో ఒక్కటి కానున్నారు. ఫిబ్రవరి 14న జైపూర్‌లో ఘనంగా వివాహ వేడుక నిర్వహించేందుకు రెడీ అవుతుంది దిల్ రాజు కుటుంబం.

ఈ నేపథ్యంలో దిల్ రాజు, శిరీష్ ఇండస్ట్రీ ప్రముఖులతో పాటు రాజకీయ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేసే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పటికే అశిష్ రెడ్డి వెడ్డింగ్ ఈవెంట్‌కు రావాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు, జూనియర్ ఎన్టీఆర్, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, అక్కినేని నాగార్జున, వెంకటేశ్, మోహన్ బాబులకు శుభలేఖ అందించారు. ఇదిలావుంటే తాజాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కు కూడా దిల్ రాజు ఫ్యామిలీ శుభలేఖ అందించారు. ఫిబ్రవరి 14న జరుగనున్న ఈ వెడ్డింగ్ ఈవెంట్‌కు రావాల్సిందిగా రామ్ చరణ్‌ను శిరీష్, అశిష్ కోరారు. కాగా చరణ్‌కు శిరీష్, అశిష్ ఆహ్వానం అందిస్తున్న ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# వైఎస్ జగన్ పాత్రకు జీవా న్యాయం చేశాడా.. యాత్ర 2 ఎలా ఉందంటే..?

ఉమ్మడి ఏపీ మాజీ సీఎం దివంగత వైఎస్సార్ పొలిటికల్ జర్నీ నేపథ్యంలో 2019లో మహి వి రాఘవ్ డైరెక్షన్‌లో వచ్చిన సినిమా యాత్ర . బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ప్రాజెక్ట్ యాత్ర 2 ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన యాత్ర 2 థియేటర్లలో నేడు (ఫిబ్రవరి 8న) గ్రాండ్‌గా విడుదలైంది. టీజర్, ట్రైలర్, సాంగ్స్.. ఇలా ఏదో ఒక ప్రమోషనల్ కంటెంట్‌తో సూపర్ హైప్ క్రియేట్ చేసిన మహి వి రాఘవ్.. మరి యాత్ర 2ను ఎలా తీర్చిదిద్దాడనేది చూస్తే..కథ ఎలా సాగిం దంటే..అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి (మమ్ముట్టి) మరణం తర్వాత 2009 ఎన్నికల ప్రచారంతో కథ మొదలవుతుంది. జీవా (వైఎస్ జగన్) అతని రాజకీయ జీవితం, వ్యక్తిగత జీవితం.. తదనంతర పరిస్థితుల నేపథ్యంలో సాగుతుంది సినిమా.

మహి వీ రాఘవ ఎప్పటిలాగే కథను చాలా క్లీన్‌గా చూపించే ప్రయత్నం చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన రివ్యూస్ చెబుతున్నాయి. కథ, స్క్రీన్‌ప్లేను బ్యాలెన్సింగ్ చేసిన విధానం ఇంప్రెసివ్‌గా ఉందంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఇప్పటికే ఫస్ట్ పార్టులో మమ్ముట్టి వైఎస్సార్ పాత్రలో జీవించేశారని తెలిసిందే. సీక్వెల్‌లో (వైఎస్సార్ కుమారుడు) ఏపీ సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాత్రకు ప్రాణం పోశారని మూవీ లవర్స్ చెబుతున్నారు. సిల్వర్ స్క్రీన్‌పై రియల్ లైఫ్ జగన్‌గా ఆయన మ్యానరిజాన్ని ఎలివేట్ చేయడంలో పూర్తి స్థాయిలో సక్సెస్ అయ్యాడనే ఇప్పటవరకున్న టాక్.ఇక మమ్ముట్టి ప్రజల మధ్యకెళ్లి వారితో ముఖాముఖిలో పాల్గొనడం.. భావోద్వేగపూరితంగా, గూస్ బంప్స్ తెప్పించేలా సాగుతుందని కథకు తగినట్టుగా సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలకు సినిమాకు మరో అట్రాక్షన్‌గా చెప్పొచ్చంటున్నారు



సినీ జనాలు. ప్రేక్షకులను ఎంగేజ్ చేయడంలో సంతోష్ నారాయణన్ అందించిన మ్యూజిక్ కీ రోల్ పోషించిందని చెప్పొచ్చు.డైరెక్టర్ ఎలాంటి వివాదాలకు చోటు లేకుండా వైఎస్సార్ మరణం తర్వాత వైఎస్ జగన్ వ్యక్తిగత, రాజకీయ జీవితంలో జరిగిన నేపథ్యాలను నిజాయితీగా చూపించే ప్రయత్నం చేసినట్టు ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

ప్రేక్షకుల మాటెలా ఉన్నా వైఎస్ జగన్ అభిమానులకు మాత్రం విజువల్ ఫీస్ట్ అని.. యాత్ర 2 ఉత్తమ బయోగ్రఫికల్ పొలిటికల్ మూవీగా నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అంటున్నారు మూవీ లవర్స్.ప్రజా సంక్షేమం కోసం తండ్రి ఆశయ సాధన కోసం వైఎస్ జగన్ చేసిన వాగ్దానాలను ఎలా నిలబెట్టుకున్నారనే నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని సంయుక్తంగా తెరకెక్కించారు.

# బడ్జెట్ కారణంగా ఆగిపోతున్న భారీ సినిమాలు..

## మొహమాటం వదిలేస్తున్న నిర్మాతలు..!

MYTHRI MOVIE MAKERS

SITHARA ENTERTAINMENTS

సినీ ఇండస్ట్రీలో నిర్మాతలకు మొహమాటం ఎక్కువగా ఉంటుంది. స్టార్ హీరోలు సినిమాలు చేస్తామని డేట్స్ ఇచ్చినప్పుడు.. కథ చూసు కోకుండా కొందరు బడ్జెట్ పెట్టేస్తూ ఉంటారు. తీరా సినిమా ఫ్లాప్ అయిన తర్వాత చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తూ ఉంటారు. ఆ జాగ్రత్తలు ఏవో కథ విన్నప్పుడే ఉంటే సమస్య ఉండదు. కాకపోతే చాలా మంది నిర్మాతలు ఇదే తప్పు చేస్తూ ఉంటారు. సినిమా లేట్ అయితే ఎక్కడ స్టార్ హీరో ఇచ్చిన డేట్స్ మిస్ అయిపోతాయో అని ఏదో ఒక కథకు ఓకే చెప్పేస్తూ ఉంటారు. కానీ ఈ తరం నిర్మాతలు మారిపోతున్నారు. ముఖ్యంగా బడ్జెట్ విషయంలో ఎన్నో లెక్కలు వేసుకుంటున్నారు.అక్కడ ఉన్నది స్టార్ హీరో అయినా.. మీడియం రేంజ్ హీరో అయినా.. ఎవరైనా కూడా తమకు వర్కౌట్ కాదు అంటే నిర్మొహమాటంగా సినిమాలను ఆపేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ట్రెండ్ తెలుగు ఇండస్ట్రీలో ఎక్కువగా కనిపిస్తోంది. సాయి ధరమ్ తేజ్, సంపత్ నంది కాంబినేషన్‌లో రావాల్సిన గాంజా శంకర్ సినిమాను ఆదిలోనే ఆపేశారు సితార ఎంటర్టైన్మెంట్స్. దీనికి కారణం ఆ సినిమా బడ్జెట్ ఇష్యూస్ అని తెలుస్తోంది. సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం దాదాపు 15 కోట్ల రెమ్యూనరేషన్ అడిగినట్టు తెలుస్తుంది. అలాగే ఫైనల్ బడ్జెట్ పేపర్ మీదే 60 కోట్ల వరకు పెరగడంతో.. నిర్మాతలు ముందుగానే జాగ్రత్త పడి ఆపేసినట్టు తెలుస్తోంది.ఇలాంటి విషయమే గోపీచంద్ మలినేని, రవితేజ సినిమాకు కూడా జరిగింది. 3 హిట్స్ ఇచ్చిన కాంబినేషన్ అయినా కూడా బడ్జెట్ వర్కవుట్ కాకపోవడంతో.. ఈ సినిమాను పూజా కార్యక్రమాలతోనే ఆపేశారు మైత్రి మూవీ మేకర్స్. ఇదే సినిమాను అజిత్ హీరోగా ప్లాన్ చేస్తున్నాడు గోపీచంద్.

ఇక నాని, తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి కాంబినేషన్ లో రావాల్సిన సినిమాను కూడా నిర్మాత శ్రీనివాసా చిట్టూరి బడ్జెట్ కారణంగానే ఆపేశాడు. ఈ సినిమాకు 100 కోట్లు అవుతుందని దర్శకుడు చెప్పడంతో.. నాని మీద అది వర్కౌట్ అవ్వదని వెనక్కి తగ్గాడు నిర్మాత .కేవలం ఇవి మాత్రమే కాదు.. ఇంకా చాలా సినిమాలు బయటికి రాకుండా ఆగిపోవడానికి కారణం బడ్జెట్ మాత్రమే. విజువల్ వండర్స్ అయితే ఎన్ని వందల కోట్లు పెట్టడానికైనా నిర్మాతలు రెడీగా ఉంటారు. కానీ రొటీన్ కమర్షియల్ సినిమాల కోసం కూడా 60 నుంచి 100 కోట్లు పెట్టాలి అంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. అందుకే నిర్మొహమాటంగా ఆ సినిమాలను ఆపేస్తున్నారు. ఇది కూడా ఒకందుకు మంచిదే అంటున్నారు విశ్లేషకులు. దీని వల్ల దర్శకులు ఒకటికి పది సార్లు ఆలోచించుకుని బడ్జెట్ లెక్కలు చెప్తారు

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com